



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 162 | శుక్రవారం 20 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 162 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 20 FRIDAY february 2026 | PAGES : 8 | Rs :2-00


## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ



న్యూఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించు కోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

### అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి: అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు.కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే... కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా.. ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ అంశంపై సభలో పయ్యావుల ఆసక్తికర కామెంట్లు చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాదు.. పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతు న్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పొలా లను కొంటున్నారని, దానిమ్మ పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందం టూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, రాయలసీమ ప్రాజెక్టులకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని మంత్రి పయ్యావుల వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో రద్దు చేశారని జగన్‌పై ్ ÷ర్ అయ్యారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్‌గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ డాక్యుమెంట్లను మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ రిప్లైలో 'ఒక్క ఓటు.. వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను మంత్రి పయ్యావుల ప్రస్తావించారు. అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరద్ధరణకు రూ.11 వేల కోట్లు,విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్,పూర్వోదయ స్కీం,రాయలసీమ హార్టికల్చర్ హబ్,అమరావతికి క్వాంటమ్ వ్యాలీ,విద్యుత్ ఛార్జీల తగ్గింపు, వేలాది కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లుఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ఎలాంట్,ఒక్క ఓటు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు, కేవలం మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు 610 ఎంఓయూలు, ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ - నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు,అమరావతికి రాజధానిగా చట్టబద్ధత,రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు.. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్‌మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకంలక్షల కోట్ల సంక్షేమం,20 లక్షల ఉద్యోగాల కల్పనకు రోడ్ మ్యాప్, లక్షల కోట్ల అభివృద్ధి,పోర్టులు, ఎయిర్ పోర్టులు,ఇంటింటికి తాగు నీటి కనెక్షన్లు,గుంతల్లేని రోడ్లు వంటివన్నీ చేయగలిగామని వివరించారు. పయ్యావుల సమాధానం ఇస్తుండగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.


## మన ఆలోచనలకు అందనంతగా ఏఐ





న్యూఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించు కోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.


## ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

### ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి: సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ



హైదరాబాద్,ఫిబ్రవరి19(ఆర్ఎన్ఎ): ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరపున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు, నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను.ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు. మొదటి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా మీరు హామీ ఇచ్చిన విషయాన్ని మీరు మరిచిపోయినట్టు నటించినా, ప్రజలకు మాత్రం అన్నీ గుర్తున్నాయనే విషయాన్ని స్పష్టంచేస్తున్నాను.నాటి గ్యారంటీ కార్డులే ఇవాళ బాకీ కార్డులై మీ పాపాలను ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తున్నాయి.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఈ రెండేళ్లలో పెళ్లి చేసుకున్న ఆడిబిడ్డల తల్లులందరికీ తులం బంగారం బాకీ పడ్డారు. యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వనే లేదు. విద్యార్థినులకు స్కూటీలు రానేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే 42 పేజీల అభయహస్తం మేనిఫెస్టోలోని 420 హామీల్లో 5 శాతం కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను దగా చేసిన ఘనచరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని మాట మార్చి ఐదేళ్లలో భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొనడం నిరుద్యోగ యువత గొంతుకోయడమే . అంతేకాదు నిరుద్యోగులకు ప్రతి నెలా రూ. 4 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్న వాగ్దానాన్ని పూర్తిగా గంగలో కలిపి ఇప్పటివరకు నయా పైసా కూడా చెల్లించకుండా యువతను మోసగించారు. అభయహస్తంలో పొందుపరిచిన గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ఎన్ని నిధులు అవసరమో ప్రకటించి బడ్జెట్‌లో ప్రతి పైసాకు లెక్క కట్టాలని తెలంగాణలోని సకల జనుల తరపున డిమాండ్ చేస్తున్నాను. అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్



ఆదిలాబాద్,: ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి ఇన్సిడెంట్‌పై గవర్నర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని హరీశ్ రావు కోరారు. 'వినాశకాలే విపరీత బుద్ధి.. పోలీసులూ తస్మాత్ జాగ్రత్త' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వార్నింగ్ ఇచ్చారు. కాగా, జైల్లో ఉన్న బాల్కసుమన్‌ను హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ మంత్రి రామన్న పరామర్శించారు.ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి

# రౌండ్ టేబుల్ సమావేశం పై సమీక్ష



రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 19 :
ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక అంబేద్కర్ భవన్ ఆవరణంలోడెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఒంగోలు డివిజన్ కమిటిను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంను డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫారం లీగల్ అడ్వైజర్ నూక తోటి రవికుమార్ జిల్లా కన్వీనర్.బొడ్డు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.అనంతరం నూక తోటి రవికుమార్ మాట్లాడుతూ( డి జె ఫ్) జర్నలిస్ట్ సభ్యులు ఐకమత్యంగా ఉండడం వల్ల ఎంతటి సమస్య అయినా సులువుగా పరిష్కరించుకోవచ్చని అన్నారు. జర్నలిజం అనేది పులి మీద స్వారీ లాంటిదని, జర్నలిస్టు మిత్రులు అప్రమత్తంగాఉండాలన్నారు బొడ్డు శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రిడేషన్ కమిటీ లో మాస వార పక్ష పత్రికలకు అక్రిడేషన్ మంజూరులో అన్యాయం జరిగిందని దీనిపై జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని జర్నలిస్ట్ వృతి అనుకున్నంత సులభతరం కాదని తెలిపారు.అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ డీజేఫ్ అనేది యూనియన్ అవుతుందా.. అన్న వాళ్లకు దీటుగా డీజెఫ్ యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఒంగోలు డివిజన్ కార్యవర్గం ను ఎన్నుకున్నారు.డివిజన్ అధ్యక్షుడిగా గద్దలశివాజీ. ఉపాధ్యక్షులు స్టాలిన్ బాబు.తెలుగతోటి భరత్, పాలపర్తి సతీష్ , బత్తిన యోనా, గాలి మూటి కిరణ్ కుమార్, ఎర్రజర్ల రమేష్ పైనము సురేంద్రబాబు,కార్యదర్శిగా కృష్ణ బాబు, సహాయ కార్యదర్శులుగా పి.జయ రావు, ట్రెజరర్ గా షేక్ నాసిర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి సురేష్ బాబు, మురళి, రమేష్ బాబు, రామకృష్ణ, సతీష్, డివి సుబ్బారావు, పునూరి నరేష్, సూరజ్, తదితర జర్నలిస్టు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాచీన తాళపత్ర గ్రంథాలను పరిశీలించిన ఎన్ఎంఎం డైరెక్టర్

## తాళపత్ర గ్రంథాల రక్షణలో జి. శశిధర్ కృషి అభినందనీయం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 19: మండలంలోని కొత్తపేటలో 'సనాతన జీవన్ ట్రస్ట్' ద్వారా డా. జి. శశిధర్ భద్రపరచిన ప్రాచీన తాళపత్ర గ్రంథాలను నేషనల్ మిషన్ ఆఫ్ మాన్యుస్క్రిప్ట్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అనిర్బన్ దాస్ గురువారం మండలంలోని కొత్తపేటలో పరిశీలించారు. తాళపత్ర గ్రంథాల రక్షణలో జి. శశిధర్ కృషి అభినందనీయం అని ఆయన అన్నారు. కాలక్రమేణా శిథిలమవుతున్న మన పురాతన తాళపత్ర గ్రంథాలను కాపాడేందుకు జి. శశిధర్ కృషి చేస్తున్నారు. అనువంశిక వైద్యుడైన ఆయన తన 'సనాతన జీవన్ ట్రస్ట్' ద్వారా ఈ గ్రంథాలను భద్రపరిచి, డిజిటలైజ్ చేసే పనిని చేపట్టారు. తన పరిశీలనకు వచ్చిన ఒక తాళపత్ర గంథము పట్టుకుంటేనే విరిగిపోవటాన్ని గమనించన శశిధర్ ఇలా మన సనాతన జ్ఞానం అంతరించిపోతోందని భాధకలిగి, వీటిని కాపాడే మార్గాలను అన్వేషించారు. ఇందులో భాగంగా తాళపత్రాలను పాడవకుండా డిజిటైజ్ చేయగల స్కానర్ భారతదేశంలో లభ్యం కావడం లేదని గ్రహించారు. భారతదేశ తాళపత్ర గ్రంథాలను స్కాన్ చేయటానికి అవసరమైన సాంకేతికతో జర్మనీ నుండి ఒక అత్యాధునిక స్కానర్ను తీసుకురావడం జరిగింది. ఈ హై-ఎండ్ స్కానర్ ద్వారా తాళపత్రాలను అత్యంత సురక్షితంగా, చక్కని స్పష్టతతో, అతి తక్కువ సమయంలోనే డిజిటలైజ్ చేసే వీలు కలిగింది. ఈ ప్రత్యేక స్కానర్ తో వేటపాలెంలోని చారిత్రాత్మక సారస్వత నికేతనం (లైబ్రరీ) యొక్క తాళపత్ర మాన్యుస్క్రిప్టను శుభ్రపరిచి, డిజిటలైజ్ చేయటం జరిగింది. తరువాత, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంతో ఒక అవగాహన ఒప్పందం ద్వారా వారి మాన్యుస్క్రిప్ట్ శుభ్రపరిచి, డిజిటలైజ్ చేయటం జరిగింది. తదుపరి, శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్ట్ తిరుమల తిరుపతి దేవస్థానంతో కలిసి పనిచేసి రాష్ట్ర పురావస్తు శాఖ (కాకినాడ, రాజమండ్రి మ్యూజియంలు), జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి, ఇతర వ్యక్తుల తాళపత్రలను శుభ్రపరిచి, డిజిటలైజ్ చేయటం జరిగింది. ఇప్పటివరకు 8 లక్షలకు పైగా తాళపత్రాలు మరియు 2 లక్షలకు పైగా కాగితపు రాతప్రతుల పేజీల పరిరక్షణ, డిజిటలైజేషన్ను విజయవంతంగా పూర్తి చేసింది. ఇక్కడ తాళపత్రాలను శాస్త్ర పద్ధతిలో శుద్ధి చేసి, నిమ్మగడ్డి నూనెను లేపనం చేస్తారు. దీనివల్ల ఆకులు విరగకుండా మెత్తగా ఉంటాయి మరియు పురుగులు పట్టవు. అనంతరం వాటిని సంప్రదాయ పద్ధతిలో గట్టి చక్కల నడుమ కట్టి, ఎర్రటి వస్త్రాలలో చుట్టి భద్రపరుస్తారు. ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించడానికి నేషనల్ మిషన్ మాన్యుస్క్రిప్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అనిర్బన్ దాస్ స్వయంగా విచ్చేసారు. ఇక్కడ తాళపత్రాలను భద్రపరిచేందుకు వాడుతున్న అత్యాధునిక సాంకేతికతను, అలాగే అనుసరిస్తున్న సాంప్రదాయ పద్ధతులను ఆయన లోతుగా పరిశీలించి, ట్రస్ట్ చేస్తున్న అసాధారణ కృషిని ఎంతగానో అభినందించారు. అలాగే, అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ రెండు పర్యాయాలు ప్రాజెక్ట్ ను సందర్శించి, తాళపత్ర సంరక్షణా విధానాలను పరిశీలించి, ఇలాగ భారతదేశ సనాతన జ్ఞానాన్ని పరిరక్షించి, భావితరాలకు అందించే కార్యక్రమాలు దేశమంతటా జరగాలని పిలుపునిచ్చారు. అదే ఉద్దేశంతో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పురాతన రాతప్రతుల సంరక్షణ కోసం "జ్ఞాన భారతం" అనే మిషన్ ప్రారంభించారు. భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఆధ్వర్యంలో దేశమంతటా పురాతన రాతప్రతుల సంరక్షణ కార్యక్రమాలు జ్ఞాన భారతం మిషన్ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా 20 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మొదటి ఒప్పందాలలో దక్షిణ భారతదేశం నుండి సనాతన్ జీవన్ ట్రస్ట్ మొదటి ఒప్పంద భాగస్వామిగా ఉంది. 2025 అక్టోబర్ 25వ తేదీన భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సనాతన్ జీవన్



ట్రస్ట్, జ్ఞాన భారతం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖకి మధ్య ఒప్పందం జరిగింది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముందుగా 10 మిలియన్ రాతప్రతులను పరిరక్షించాలని ఉద్దేశించారు. ఈ ఆశయానికి అనుగుణంగా సనాతన్ జీవన్ ట్రస్ట్ పనిచేయటానికి సిద్ధంగా ఉంది. ఈ బృహత్ కార్యక్రమంలో పురాతన రాతప్రతుల పరిరక్షణ కోసం అందరూ సహకరించాలని, వారి వద్ద ఏమైనా రాతప్రతులు ఉంటే, శుభ్రపరచి, డిజిటల్ రూపంలో జ్ఞాన భారతం మిషన్ లో భద్రపరచి, భావితరాలకు అందించుట కొరకు సహకరించవలసిందిగా కోరబడుతుంది. శుభ్రపరిచిన నిజ ప్రతులను ట్రస్ట్ వద్దనే భద్రపరచవచ్చు, లేదా తిరిగి తీసుకోనూ వచ్చు. ఇందుకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు.

# నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేసిన పంచాయతీ అభివృద్ధి అధికారులకు సత్కారం



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 19: బాపట్ల మండలంలో 28 గ్రామపంచాయతీలకు గాను 2025 -26 ఆర్థిక సంవత్సరానికి నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేసిన ఈతేరు పంచాయతీ అభివృద్ధి అధికారి షణ్ముఖేశ్వరరావు, చుండూరు పల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి నాగమల్లేశ్వరావు, జిల్లెళ్ళమూడి పంచాయతీ అభివృద్ధి అధికారి గాయత్రి లను గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. డిమాండ్ పరంగా ఈతేరు 1,51,000, జిల్లెళ్ళమూడి 3,79,000 చుండూరు పల్లి 1,32,000 నూరు శాతం వసూలు చేయడం అభినందనీయమని, మిగిలిన పంచాయతీ అభివృద్ధి అధికారులు కూడా ప్రణాళికా బద్ధంగా పనిచేసి నూరు శాతం వసూళ్లకు కృషి చేయాలని యంపిడివో బి.బాబురావు సూచించడం జరిగింది. డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ, మండల స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ మార్కులు సాధించాలి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 19:
త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు అన్నారు. స్థానిక బండ్లబాపయ్య హిందూ జూనియర్ కాలేజ్ 1999 - 2000 పదో తరగతి పూర్వ విద్యార్థులు రజతోత్సవం సందర్భంగా వేటపాలెం బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీలో, పందిళ్లపల్లి జడ్పీహెచ్ స్కూల్ నందు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న 150 విద్యార్థులకు గురువారం పరీక్షా ప్యాడ్స్, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొన్నూరు రవి, అందే కుమార్, అవ్వారు మోహన్ రావు, షఫీ, కల్లూరి మాధవరావు, కే. భరత్, ఐనాల మధు, సంతోష్, సుందరరాజు, బీబీహెచ్ హైస్కూల్ ఇంచార్జి బి. సుబ్బారావు, పందిళ్ళపల్లి హెచ్ఎం దీప్తి, ఆయా స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహరాజ్ జయంతి



రాయల్ జర్నలిజం (పొన్నూరు), ఫిబ్రవరి 19:
పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నేతాజీ నగర్ మున్సిపల్ హైస్కూల్ నందు గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చత్రపతి శివాజీ మెమొంటోతో పాటు బహుమతులు, పెన్నులు, పోటీలో పాల్గొన్న విద్యార్థులకు పెన్నులు అందజేశారు. అనంతరం సహాయ కార్యదర్శి రాజనాల యశ్వంత్ తేజ మాట్లాడుతూ విద్యార్థులు చరిత్రని గుర్తు చేసుకోవటం చాలా ఆనందంగా ఉంది అన్నారు. నేతాజీ నగర్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయు కుమాను లాజర్ బాబు మాట్లాడుతూ చరిత్రకు సంబంధించిన విషయాలను తెలియపరచడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ప్రాణం పోతున్నా శత్రువు ముందు ఓటమిని అంగీకరించని మహా గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఆయన జయంతిని పురస్కరించుకొని స్కూల్లో ప్రోగ్రాం చేయుటకు అనుమతించిన హెచ్ఎం లాజర్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రెజరీ చిలకపాటి సింహాద్రి, ఈసీ నెంబర్ విజయ కుమార్, స్కూల్ స్టాప్ సిహెచ్. నాగ శ్రీనివాసరావు, ఎం.వి. గౌతమ్, ఎండి. జీవల్ హక్, ఏ. బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# శనగలు, మినుములు, పెసలను ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 19:
శనగలు, మినుములు, పెసలను ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. శనగల కొనుగోలు కేంద్రాలను మార్చి ఒకటో తేదీ నుంచి జిల్లాలో ప్రారంభించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 20 రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. శనగ పంటను జిల్లాలో 38,840 హెక్టార్లలో రైతులు సాగు చేశారన్నారు. 35,901 హెక్టార్లలో శనగ పంటను ఈ క్రాప్ నమోదు చేసినట్లు వివరించారు. వాటి ఆధారంగా జిల్లావ్యాప్తంగా 73,860 మెట్రిక్ టన్నుల శనగ పంట దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. ఒక క్వింటా శనగలకు రూ.5,875లు కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. బాపట్ల జిల్లాలోని రైతుల నుంచి 12,116 క్వింటాళ్ల శనగలను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆమె మార్గ నిర్దేశం చేశారు. శనగలు, మినుము, పెసర పంటలు సాగు చేసిన రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వమే కనీస మద్దతు ధర కల్పిస్తుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. మొదటిగా రబీ సీజన్ లో శనగ పంట కొనుగోలుకు సన్నాహాలు చేయాలన్నారు. తేమ యంత్రాలు, గోనె సంచులు, టార్పాలిన్ పట్టలను సిద్ధం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి సేకరించిన అపరాలు గోదాములకు తరలించేలా వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే వాహనాల రవాణా చార్జీలు, హమాలీల ధరలను తక్షణమే నిర్ణయించాలన్నారు. అపరాలు సేకరించే సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాలు సజావుగా సాగేలా అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. ఒక రైతు 40 క్వింటాళ్ల శనగలను ఒక రోజులోనే కొనుగోలు కేంద్రం వద్ద అమ్ముకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ విషయాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రాల పరిధిలో ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, పౌర సరఫరాల సంస్థ జిఎం శ్రీలక్ష్మి, జిల్లా రవాణా అధికారి పరంధామరెడ్డి, కమిటీలను సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా వీరుడు చత్రపతి శివాజీకి ఘన నివాళులు



రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 19: మహా వీరుడు, సనాతన ధర్మ పరిరక్షణకు ముఖ్యులు చత్రపతి శివాజీ 396వ జయంతి కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జి కార్యదర్శి జివి. శివారెడ్డి చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ఇంచార్జీ డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు కొత్తపల్లి సోనాక్షి, కార్యాలయ సిబ్బంది టి. కృష్ణవేణి, మృదుల కుమార్, గ్రంథాలయ సిబ్బంది టి. గోవిందమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

# కందుకూరులో జేసీ విస్తృత పర్యటన



రాయల్ జర్నలిజం కందుకూరు (ఫిబ్రవరి) 19 : జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి గురువారం కందుకూరు పట్టణంలో పర్యటించారు. ఉప్పుచెరువు, కృష్ణానగర్, విజయనగర్ కాలనీలలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ఆహార సరుకుల నిల్వను తనిఖీ చేసి, మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం పెడుతున్నారా... లేదా అని పరిశీలించారు. పిల్లలతో ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానికంగా ఉన్న పిల్లల తల్లులతో కూడా జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. చిన్ననాటి నుంచే పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వారికి వివరించారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కూడా జాయింట్ కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారిలోని విద్యా ప్రమాణాలను పరిశీలించారు. తరగతికి తగినట్లుగా విద్యార్థులలో ప్రమాణాలు పెంచేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని టీచర్లను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆమె వెంట సబ్ కలెక్టర్ హిమవంశీ, ఇతర అధికారులు ఉన్నారు.

# వరి సాగు ఈ - పంట నమోదు



రాయల్ జర్నలిజం (జరుగుమల్లి) ఫిబ్రవరి 19 : జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి గురువారం జరుగుమల్లి మండలంలో పర్యటించారు. కె.బిట్రగుంట గ్రామంలో వరి సాగు ఈ - పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి లభించే రాయితీ, ఇతర ప్రయోజనాలకు ఈ - పంట ప్రామాణికం కాబట్టి రైతులందరూ తప్పనిసరిగా ఈ - పంటలో తమ పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ - పంట వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆమె దిశా నిర్దేశం చేశారు. ఈ పర్యటనలో ఆమె వెంట జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# చేనేత వస్త్రాలను ధరించండి



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 19: చేనేత వస్త్రాలను ధరించండి ప్రాచీన కళను కాపాడండి, మన దేశ చేనేత కళాత్మక సంపదను ప్రోత్సహించి కాపాడండి" అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత, జౌళి పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో శాసనసభ ఆవరణలో చేనేత స్టాల్‌ను గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో పేరుగాంచిన వస్త్రాలను ఎగ్జిబిషన్లో ఉంచడం జరిగింది, ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, శాసనసభ్యులు స్టాల్స్ సందర్శించి వారికి నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు యం.యం. కొండయ్య పాల్గొనడం జరిగింది.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



రాయల్ జర్నలిజం ( దర్శి)ఫిబ్రవరి 19 :దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసం నెల వంక కనిపించడంతో ఆరంభమైన సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులు అందరికీ దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసం శాంతి, సహనం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీక అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించుకునే ఈ పవిత్ర కాలంలో సమాజంలో ఐక్యత మరింత బలపడాలని, తరావీహ్ నమాజ్, ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో నెలంతా సాగాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు.రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశించారు. ముఖ్యంగా మసీదుల పరిసరాల్లో శానిటేషన్ పనులు సమర్థంగా నిర్వహించి పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. అదేవిధంగా సెహరి సమయంలో మసీదులకు వెళ్లే ముస్లిం సోదరులకు వీధి కుక్కల బెడద లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మరియు సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రతి మసీదు వద్ద అదనంగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసి చెత్త పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.రంజాన్ మాసం మొత్తం భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచెయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశించారు.

# అసెంబ్లీ లో జిల్లా మరియు నియోజకవర్గ అభివృద్ధి గురించి గళం విప్పిన ఎమ్మెల్యే: ముత్తుముల



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) ఫిబ్రవరి 19 :
మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆర్థిక వికాసం వైపు అరాచక పాలన వల్ల మన కలిగిన నష్టాన్ని పూడ్చి అద్భుతమైనటువంటి భవిష్యత్తు వైపున రాష్ట్రాన్ని తీసుకెళ్లేటువంటి పవిత్ర యజ్ఞాన్ని చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ ఒక మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినటువంటి ఆర్థిక శాఖ మంత్రి పైయావుల కేశవ్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈరోజు దేశంలోనే అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతాల్లో ఒకటైనటువంటి పశ్చిమ ప్రకాశం, గిద్దలూరు నియోజకవర్గశీ నుండి రావడం జరిగింది అని ఆరోజు హేతు పద్ధతి లేని జిల్లాల విభజన అనేటువంటి ద్వారా మా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగింది అయితే ముఖ్యమంత్రి అధికారులకు వచ్చిన వెంటనే మా ప్రాంతంలో జరిగిన అన్యాయాన్ని గుర్తించి మాకు పశ్చిమ ప్రకాశానికి మార్కాపురం కేంద్రంగా జిల్లాలు ప్రకటించడం మా ప్రాంత ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరి ఒక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈరోజు బడ్జెట్లో సంబంధించినటువంటి విషయాలకు వస్తే మా ప్రాంతంలో ఉన్నటువంటి మాకు జిల్లాను ప్రకటించినత మాత్రాన మాకు సరిపోదు మా ప్రాంతంలో ఎక్కువగా మాకు దాదాపు 65% రైతాంగం వ్యవసాయశీ ఆధారపడి ఉంటుంది మా ప్రాంతంలో మా ప్రాంత జీవనాడైనటువంటి వెలుగొండ ప్రాజెక్ట్ ఏదైతే ఉందో ఈ వెలిగొండ ప్రాజెక్టుకు గడచిన రెండు బడ్జెట్లలో కూడా నిధులను కేటాయించడం ద్వారా ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ఈరోజు ఆ ప్రాంత రైతాంగానికి మేలు చేయాలని స్వసంకల్పము ఈ బడ్జెట్ లో జరిపిన కేటాయింపుల ద్వారా మాకు అర్థమవుతుంది అని గడిచినటువంటి వైఎస్ఆర్ ప్రభుత్వంలో వెలుగొండ ప్రాజెక్టు గురించి ఏదైతే వారు కల్లబొల్లి మాటలు చెప్పి మాకు ఒక సెట్టింగ్ చూపించి దానికి జాతికి అంకితం చేస్తామని చెప్పారు జాతికి అంకితం ఒక ప్రాజెక్టు చేయడం అంటే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి పొలాలకి నీరు అందించడం అని ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వని జాతికి అంకితం చేయడం అంటే వెనుకబడిన ప్రాంత ప్రజలైనటువంటి మమల్ని వారు మోసగిస్తే ఈరోజు ముఖ్యమంత్రి గారు స్పష్టమైన విధానం ద్వారా ముందుకు వెళ్లడమే కాకుండా నాలుగైదు రోజుల్లో మరల ముఖ్యమంత్రి గారు వెలుగొండ ప్రాజెక్టు కూడా పరిశీలనకి వస్తా ఉన్నారు. గౌరవనీటిపారుదల శాఖ మంత్రి కూడా గట్టి సూచనలు ఇవ్వడం ద్వారా వారు నిరంతర పర్యవేక్షణ ద్వారా వెలుగొండ ప్రాజెక్ట్ పనులు వేగవంతమయాన్ని తెలియజేసుకుంటున్నాను ఏదైతే ఈ వెనుకబడిన తత్వాన్ని పోగొట్టాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి అలాగే మా ప్రాంతంలో వ్యవసాయంగా అభివృద్ధి చెందాలి అలాగే విద్య పరంగా అభివృద్ధి చెందాల దీక్ష ఈరోజు మా ప్రాంతంలో ఇప్పుడు ఉపముఖ్యమంత్రి మొన్నటికి వారు ఉప ముఖ్యమంత్రిగా అలాగే పంచాయతీరాజ్ శాఖ మాత్యాలుగా వారు చేస్తున్నటువంటి విధానాలు ఒకసారి చూస్తే దాదాపు పంచాయతీరాజ్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే మనకి పవన్ కళ్యాణ్ వచ్చిన తర్వాత అక్కడ ఉన్నటువంటి సర్పంచ్ లకు,సెక్రటరీ మూడు లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చి వారిని ఒక మంచి పరిపాల నుంచి తీసుకొని పోవడమే కాకుండా జల జీవన మిషన్ ఏదైతే గడచిన ప్రభుత్వంకు 28 వేల కోట్లు అందిస్తే వాళ్లు 2 వేల కోట్లు ఖర్చుపెట్టారు ఇప్పుడు మరల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి నిధులు తీసుకురావడమే కాకుండా వెనుకబడిన ప్రాంతమైనటువంటి మా మార్కాపురం జిల్లాకి 1290 కోట్ల రూపాయలు పెట్టి నాలుగు నియోజకవర్గాలకు ప్రతి ఇంటికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈరోజు మన ప్రభుత్వం ముందుకు పోతుంది , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 2023 24 లో వారు 16 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఆనాటి వైఎస్ఆర్ ప్రభుత్వం ఖర్చు చేస్తే లో కేటాయింపులు జరపడం ద్వారా మన యొక్క ప్రభుత్వ విధానం స్పష్టంగా కనబడుతుంది పరిశ్రమలు స్థాపించడం తద్వారా ఆ పరిశ్రమల ద్వారా ఉద్యోగ కల్పన చేపించి తద్వారా మనకి సంపద సృష్టించి ఈ సృష్టించినటువంటి సంపదలని సంక్షేమాన్ని అందించడం జరుగుతుంది అని తెలిపారు

# ఆరేళ్ల అంకితభావానికి గెలుపు ముద్ర..!

## బాపట్లలో టీడీపీ పునరుజ్జీవానికి నరేంద్ర వర్మ నాంది



రాయల్ జర్నలిజం (బాపట్ల ) ఫిబ్రవరి 19: బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఊపిరి పోసిన నాయకుడిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గుర్తింపు పొందారు. 2020 ఫిబ్రవరి 19న పార్టీ అధిష్టానం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించగా, ఆ బాధ్యతలను ఆయన ఆరేళ్ల పాటు సమర్థవంతంగా నిర్వహించారు.ఇన్చార్జిగా నియామకానికి ముందే పార్టీ బలోపేతానికి కృషి చేసిన నరేంద్ర వర్మ, గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు కార్యకర్తలను సమన్వయం చేస్తూ బలమైన వ్యవస్థను నిర్మించారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి విశ్వాసాన్ని సంపాదించారు.ప్రతిపక్ష కాలంలోనూ అధికార వైసీపీ ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాటం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేశారు. బాపట్లలో 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న విజయాన్ని 2024 ఎన్నికల్లో సాధిస్తానని చేసిన శపథాన్ని నిలబెట్టుకున్నారు.2022 డిసెంబర్ 9న బాపట్ల సభలో అప్పటి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నరేంద్ర వర్మను అధికారిక అభ్యర్థిగా ప్రకటించడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. ఎన్నికలకు ఏడాది ముందే అభ్యర్థిత్వం ఖరారు కావడం ఆయనపై పార్టీకి ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది.2024 ఎన్నికల్లో సుమారు 27 వేల పైచిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించి బాపట్లలో టీడీపీకి గౌరవప్రదమైన స్థానం తెచ్చిపెట్టారు. తన సొంత నిధులతో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం, ఏడాది పాటు అన్న క్యాంటీన్ నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచాయి.ప్రస్తుతం ఎమ్మెల్యేగా వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపడుతూ నియోజకవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నారు. మౌలిక వసతుల విస్తరణ, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనతో బాపట్ల అభివృద్ధికి కొత్త దిశ నిర్దేశిస్తున్నారు.అంకితభావం, క్రమశిక్షణ, ప్రజల విశ్వాసం---ఈ మూడు మూలస్తంభాలపై నరేంద్ర వర్మ రాజకీయ ప్రయాణం మరింత బలపడుతుందని పార్టీ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

# నవమ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిశోర్



రాయల్ జర్నలిజం (మార్కాపురం) ఫిబ్రవరి 19: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ నాయిబ్రాహ్మణ కాలనీ నందు శ్రీ గణపతి త్యాగరాజ సమేత అభయ రామస్వామి దేవాలయం నందు నవమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ పవిత్ర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సుఖశాంతి, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ వార్షికోత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఆధ్యాత్మిక పండుగలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు, భక్తులు,నాయిబ్రాహ్మన పెద్దలు , కమిటీ సభ్యులు మరియు యువకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య పాత్ర.. ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు



అమరావతి :ఎమ్మెల్సీ అనతబాబు కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో కొత్త కోణం బయటపడింది. ఈ హత్య వ్యవహారంలో అనంతబాబు భార్య అనంతలక్ష్మీదుర్గ పాత్ర కూడా ఉందని సిట్ తేల్చింది. ఈ హత్య కేసులో ఆమెను ఏ-2గా చేరుస్తూ కోర్టులో అనుబంధచార్జిషీటు దాఖలు చేశారు. అయితే ఈ కేసులో అనంతబాబు భార్య ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.దళిత యువకుడు, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు మరో మలుపు తిరిగింది. ఈ హత్యలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు ఆయన భార్య అనంత లక్ష్మీ దుర్గ పాత్ర ఉందని సిట్ తేల్చింది. ఈ కేసులో లక్ష్మీ దుర్గను ఏ-2గా చేరుస్తూ కోర్టులో జాయింట్ ఛార్జ్‌షీట్ దాఖలైంది. లక్ష్మీ దుర్గ ఈ హత్యకు ప్రేరేపించడంతో పాటుగా అనంతబాబుకు సహకరించినట్లు తేలింది. సుబ్రహ్మణ్యం హత్య తర్వాత ఆధారాలను ధ్వంసం చేయడంలో కూడా ఆమె పాత్రం ఉందని గుర్తించారు. సుబ్రహ్మణ్యం హత్య జరిగిన సమయంలో లక్ష్మీదుర్గ అనంతబాబుతో ఉన్నట్లు.. మృతదేహాన్ని తీసుకెళ్లిన వాహనంలో అనంతబాబుతో కలిసి ఆమె కూడా ప్రయాణించినట్లు సీసీ ఫుటేజ్ ద్వారా ఆధారాలు సేకరించారు. అలాగే ఆమె కాల్ డేటాను కూడా సిట్ సేకరించింది.ఏపీ ప్రభుత్వం గతేడాది డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో విచారణ కోసం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సిట్ కీలకమైన సీసీ ఫుటేజ్, కాల్‌రికార్డులు సహా ఇతర ఆధారాలను సేకరించింది. ఈ అంశాలను ఛార్జ్‌షీట్‌లో పొందుపరించారు. ఇదిలా ఉంటే.. సుబ్రహ్మణ్యం హత్యకేసులో ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణకు రావాలని పేర్కొన్నారు. అయితే ఆమె హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. ఆమె పరారీలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.వీధి సుబ్రహ్మణ్యం అనంతబాబు దగ్గర ఆరేళ్ల పాటూ డ్రైవర్‌గా పనిచేశారు. అయితే ఆ సమయంలో సుబ్రహ్మణ్యం అనంతబాబు దగ్గర తన పెళ్లి కోసం డబ్బులు తీసుకున్నాడు. అయితే అందులో కొంత డబ్బు తిరిగి చెల్లించగా.. మరికొంత బాకీ ఉంది. ఆ తర్వాత సుబ్రహ్మణ్యం అనంతబాబు దగ్గర ఉద్యోగం మానేశాడు. ఈ క్రమంలో అనంతబాబు సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో 2022 మే 19న సుబ్రహ్మణ్యం హత్య కలకలం రేపింది.. అదే రోజు అనంతబాబు పుట్టిన రోజు. హత్య జరిగిన రోజు రాత్రి అనంతబాబు ఫోన్ చేసి తన డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించినట్లు సుబ్రహ్మణ్యం కుటుంబం ఆరోపించింది. హత్య జరిగిన రోజు రాత్రి అనంతబాబు సుబ్రహ్మణ్యం తండ్రికి ఫోన్ చేసి.. రోడ్డు ప్రమాదంలో సుబ్రహ్మణ్యానికి గాయాలైనట్లు చెప్పాడు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని అనంతబాబు తన వాహనంలో తీసుకొచ్చి.. సుబ్రహ్మణ్యం కుటుంబ నివసించే అపార్ట్‌మెంట్ దగ్గర తీసుకొచ్చి పడేశాడు. రూ.2 లక్షలు ఇస్తానని చెప్పి కుటుంబాన్ని బెదిరించాడు. ఆ కుటుంబం ఎదురు తిరగడంతో సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఈ కేసులో సుబ్రహ్మణ్యాన్ని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.. ఆ తర్వాత బెయిల్ కూడా వచ్చింది.అయితే గత ప్రభుత్వ హయాంలో సుబ్రహ్మణ్యం హత్యకేసు దర్యాప్తు తీరుపై తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు సీఎం, డీజీపీని కలిశారు. ఈ కేసును మరోసారి విచారణ చేయాలని కోరారు.. వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టింది. కోర్టు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. అడిషనల్ ఛార్జ్‌షీట్ వేసి కోర్టులో ట్రయల్స్ మొదలయ్యేలా చూస్తున్నారు. తాజాగా ఎమ్మెల్సీ అనంతబాబు లక్ష్మీదుర్గ పాత్ర కూడా బయటపడింది.

# ఏపీ ప్రజలకు ఊరట.. ఇకపై 100% పన్ను కట్టక్కర్లేదు.. 50శాతం కడితే చాలు



అమరావతి :ఏపీ ప్రభుత్వం ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సహం ఇచ్చేలా వీఎల్‌టీపై ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం తెలిపారు. నిర్మాణలకు సంబంధించి ఖాళీ స్థలాలపై విధించే పన్నులో 50శాతం రాయితీ ఇస్తారు. గతంలో నిర్మాణాలకు సంబంధించి ఖాళీ స్థలాలపై వంద శాతం పన్ను విధించేవారు. ఇకపై అనుమతులు పొందిన నాటి నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకూ 50శాతం పన్ను చెల్లిస్తే చాలు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలు, బిల్డర్లకు తీపికబురు చెప్పింది. భవన నిర్మాణ సమయంలో వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను) 50%కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును ఆమోదించారు. ఈ నిర్ణయంతో ప్రజలు, బిల్డర్లకు ఏటా రూ.30 కోట్ల వరకు లబ్ధి చేకూరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలకు భారం కాకూడదని.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నష్టమైనా.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ వీఎల్‌టీని 50శాతానికి తగ్గింపు అనుమతులు తీసుకున్న తేదీ నుంచి వర్తిస్తుంది. వీఎల్‌టీని 50శాతానికి తగ్గించాలని ప్రజలు, బిల్డర్ల నుంచి రిక్వెస్ట్‌లు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీఎల్‌టీని 50శాతం తగ్గించాలని 2014-2019 టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించింది.. 2019 ఫిబ్రవరి 24న 50శాతం పన్నును జీవోను కూడా విడుదల చేసింది. కానీ జీవో అమలుకు ఇబ్బందులు రావడంతో గత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు చట్ట సవరణ చేసింది.. త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు.ఏపీ ప్రభుత్వం వీఎల్‌టీని 50శాతానికి తగ్గించడంతో ప్రజలు, బిల్డర్లకు ప్రతి ఏటా రూ.30కోట్లు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే మున్సిపల్‌శా ఖకు ప్రతి ఏటా రూ.60 కోట్లు ఆదాయం వస్తుంది అంటున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్న రోజు నుంచి నిర్మాణం పూర్తి చేసేలోపు వీఎల్‌టీ వసూళ్లు ఇలా ఉన్నాయి. స్థలం విలువపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా కార్పొరేషన్లలో 0.5శాతం, మున్సిపాలిటీల్లో 0.2శాతం చొప్పున వీఎల్‌టీ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని 50శాతానికి తగ్గించారు. అలాగే భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న తర్వాత నిర్ణీత గడువులోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు అంతస్తులైతే మూడేళ్లలో, ఐదు కంటే ఎక్కువ అంతస్తులైతే ఆరేళ్లలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ భవనాలకు మాత్రమే వీఎల్‌టీ తగ్గింపు వర్తిస్తుంది. వీఎల్‌టీ తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యేలు స్వాగతించారు. ప్రజలకు, బిల్డర్లకు ఎంతో లబ్ధి జరుగుతుందంటున్నారు.ప్రస్తుతం వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను) 100శాతం వసూలు చేస్తున్నారు.. ఇకపై 50శాతం మాత్రమే వసూలు చేస్తారు. ఈ నిర్ణయంతో ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మేలు జరుగుతుంది. అయితే నిర్మాణం పేరు చెప్పి కొందరు సుదీర్ఘకాలం రాయితీ పొందాలనుకునే ప్రమాద ఉంటుంది.. అలాంటి వారికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందంటున్నారు. నిర్మాణాలకు కాలపరిమితి ఉండాలంటున్నారు. ఒకవేళ ఎవరైనా నిర్మాణం మధ్యలో నిలిపివేస్తే రాయితీ రికవరీ చేయాల్సిన అవసరం ఉందుంటున్నారు. కొందరు ఎమ్మెల్యేలు అనుమతులు లేని లేఅవుట్లపై చర్యలు చేపట్టాలి అన్నారు.

# కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నా, కేసు క్లోజ్ కాలేదు.. ఏ2గా నిందితుడి తల్లి



అమరావతి :మదనపల్లెలో బాలిక హత్యకేసులో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో మరో కీలక విషయాలు బయటకొచ్చాయి. ఈ కేసులో కులవర్ధన్ తల్లి అంజనమ్మను ఏ2గా పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇటు కులవర్ధన్ మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీంతో పోలీసులు మున్సిపల్ సిబ్బంది సాయంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కలకలంరేపిన అన్నమయ్య జిల్లా మదనపల్లె బాలిక హత్యాచారం కేసులో మరికొన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. చిన్నారిని హత్యచేసిన కులవర్ధన్ బుధవారం ఉదయం చెరువులో శవమై కనిపించాడు. మంగళవారం పారిపోయిన కులవర్ధన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇంతలో ఏం జరిగిందో ఏమో చెరువులో మృతదేహం దొరికింది. బాలిక హత్య తర్వాత జనాలు ఆగ్రహంతో ఉన్నారు, ఒకవేళ దొరికితే చంపేస్తారేమో, పోలీసుల భయమో కానీ అతడు ఆత్మహత్య చేసుకుని ఉంటాడనిపోలీసులు చెబుతున్నారు. అయితే తాజాగా ఈ కేసులో మరో కీలక పరిణామం జరిగింది.బాలికపై హత్యాచారం ఘటనలో పోలీస్ కేసు నమోదైంది. పోక్సోతో పాటుగా హత్య, ఇతర సెక్షన్లు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కులవర్ధన్ ఉండగా.. పోలీసులు ఏ-2గా అతడి తల్లి అంజనమ్మను చేర్చారు. కులవర్ధన్ తల్లిపై అనుమానం ఉందని బాలిక తండ్రి ఫిర్యాదు చేడయంతో కేసు నమోదైంది. అయితే అంజనమ్మ సోమవారం రాత్రి 7 గంటల వరకు ఇంట్లో ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. అంజనమ్మ పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. కులవర్ధన్ మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీసిన తర్వాత గుర్తించేందుకు తల్లి లేకపోవడంతో.. అతడి పెదన్నాన్న, పెద్దమ్మలను పిలిపించారు. వారిద్దరు చనిపోయింది కులవర్ధన్ అని నిర్ధారించారు. అయితే పోస్ట్‌మార్టమ్ తర్వాత అతడి మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీంతో మున్సిపాలిటీ సిబ్బందితో అంత్యక్రియలు పూర్తి చేయాలని పోలీసులు భావిస్తున్నారు.చిన్నారి హత్యకేసుకు సంబంధించి అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లికీలక విషయాలు వెల్లడించారు. కులవర్ధన్ ఇంట్లోని డ్రమ్ములో మంగళవారం ఉదయం బాలిక మృతదేహాన్ని గుర్తించామన్నారు. వెంటనే కులవర్ధన్‌ను అదుపులోకి తీసుకోగా.. బయట వాహనం ఎక్కిస్తున్న సమయంలో స్థానికులు దాడి చేశారన్నారు. అతడిని రక్షక్ వాహనంలో తీసుకెళ్తుండగా హైవేపై ప్రజలు బైఠాయించడంతో కులవర్ధన్‌ను తీసుకెళ్లే పరిస్థితి లేదన్నారు. అయితే రక్షక్ వాహనంలో సిబ్బంది ఆందోళన చేస్తున్న ప్రజల్ని అదుపు చేస్తున్న సమయంలో వాహనంలో డ్రైవర్ మాత్రమే ఉన్నాడని.. అదే సమయంలో కులవర్ధన్ పారిపోయినట్లు ఎస్పీ తెలిపారు. మరోవైపు కులవర్ధన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి అంత్యక్రియలు పూర్తి చేశారు. కడప జిల్లా వీరబల్లి మండలంలో నిర్వహించారు.

# తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టు.. మాస్టర్ ప్లాన్ ప్రతిని విడుదల చేసిన ఎంపీ

ఆదిలాబాద్ : జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతుంది. జిల్లాలో కొత్తగా ఎయిర్‌పోర్టు కానుంది. ఈ మేరకు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌ను ఎంపీ గోడం నగేష్ విడుదల చేశారు. త్వరలోనే భూసేకరణ పనులు ప్రారంభం అవుతాయని ఎంపీ వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే జిల్లా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మరికొన్ని ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ పనులు మట్నదలయ్యాయి. తాజాగా.. ఆదిలాబాద్ విమానాశ్రయంపై కూడా కీలక అప్డేట్ వచ్చింది.ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌కు అనుమతి వచ్చిందని ఎంపీ గోడం నగేష్ వెల్లడించారు. త్వరలో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి బుధవారం (ఫిబ్రవరి 18) తన క్యాంపు కార్యాలయంలో ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్ ప్రతిని మీడియా ముందు విడుదల చేశారు. ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మరో 10 వేల ఎకరాల గుర్తింపునకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులు రంగంలోకి దిగాక.. మాస్టర్ ప్లాన్‌లో కొంత మార్పులు కూడా జరిగే అవకాశం ఉందని చెప్పారు. జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అనంతరం సోషల్ మీడియాలోనూ ఈ విషయాలను వెల్లడించారు.'ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందింది. జిల్లా ప్రజలకు ఇది ఒక చారిత్రాత్మక మైలురాయి. దశాబ్దాలుగా ఈ ప్రాంతం ప్రజలు ఎయిర్ కనెక్టివిటీ కోసం ఎదురు చూస్తున్నారు. నేడు ఆ కల సాకారం కాబోతుంది. ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్‌ను ముందుకు తీసుకెళ్లాలనే ఆకాంక్ష నేడు కార్యరూపం దాల్చుతోంది. అధికారికంగా మాస్టర్ ప్లాన్ ఆమోదించారు. త్వరలోనే ఎయిర్‌పోర్టు నిర్మాణం పనులు ప్రారంభమవుతాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అనేక రంగాల్లో ముందడుగు వేస్తోంది. మౌలిక సదుపాయాలకు కేంద్ర



ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వాటి ఫలితమే ఈ ముందడుగు.స్థానిక ప్రజల దీర్ఘకాల డిమాండ్‌ను నిజం చేయటం కోసం నిరంతర కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ విమానాశ్రయం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే ఎక్కువ. ఇది ఆదిలాబాద్ జిల్లాకు ఒక మలుపు. మా జిల్లాను ప్రధాన నగరాలకు అనుసంధానిస్తుంది, స్థానిక వ్యాపారాలు, రైతులకు మద్దతు ఇస్తుంది, మా గిరిజన, అటవీ ప్రాంతాలకు పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది, కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఆదిలాబాద్ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.' అని గోడం నగేష్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

# వారికి రూ. 1.50 లక్షల వరకు క్యాష్‌లెస్ ట్రీట్మెంట్.. కేంద్రం కొత్త స్కీమ్.. ఎలా పొందాలో ప్రాసెస్ ఇదే..

అమరావతి : కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త స్కీమ్ ప్రారంభించింది. అదే పీఎం రాహత్ పథకం.



రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే, ఉచితంగా వైద్య చికిత్స అందించి వారి ప్రాణాలు కాపాడేందుకు ఉద్దేశించింది. ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందిస్తుంది. ఏ రకమైన రోడ్డు ప్రమాద బాధితులు అయినా ఈ పథకానికి అర్హులే. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త పథకాన్ని ప్రారంభించింది. రోడ్డు ప్రమాదాల బారిన పడే వారిని కాపాడేందుకు.. తక్షణ వేగవంతమైన చికిత్స కోసం క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అందిస్తుంది. భారతదేశంలో చాలా వరకు రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణిస్తుంటారు. ఇక్కడ ప్రధానంగా గోల్డెన్ అవర్‌గా పేర్కొనే ప్రమాదం జరిగిన తొలి గంటలోనే.. నిధుల కొరతతో గానీ లేదా సరైన చికిత్స అందక 50 శాతం మరణాలు సంభిస్తున్నాయని సమాచారం. ఈ నష్టాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం రాహత్ అనే పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా బాధితులకు తక్షణ, ఉచిత వైద్య చికిత్స అందుతోంది. వారం రోజుల్లో గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుంది.అంటే ప్రధాన మంత్రి రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్ హాస్పిటలైజేషన్ అండ్ అష్యూర్డ్ ట్రీట్‌మెంట్. ఈ స్కీమ్ కింద ఏ రకమైన, ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగినా బాధితులు తక్షణ చికిత్స పొందే అవకాశం ఉంటుంది. యాక్సిడెంట్ జరిగిన తేదీ నుంచి వారం రోజుల వరకు ఈ కవరేజీ వర్తిస్తుంది. సాధారణ కేసుల్లో 24 గంటల వరకు.. ప్రాణాపాయ పరిస్థితుల్లో 48 గంటల వరకు స్టెబిలైజేషన్ ట్రీట్‌మెంట్ విండో తెరిచి ఉంటుంది. ఇక్కడ ఇంటిగ్రేటెడ్ డిజిటల్ సిస్టమ్ ద్వారా రోడ్డు ప్రమాదాలకు సంబంధించి సాధారణ ప్రమాదాల్లో పోలీసుల నిర్ధరణ 24 గంటల్లోపు పూర్తి కావాలి. ప్రాణాంతక వ్యాధులకు సంబంధించి 48 గంటల వరకు సమయం ఉంటుంది.ఈ స్కీం అమలయ్యేందుకు.. బాధితులకు తక్షణ సాయం అందేందుకు ప్రాసెస్ వేగంగా జరిగేలా ఈ పథకాన్ని.. ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్‌కు లింక్ చేశారు. ఇక్కడ 112 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేస్తే సరిపోతుంది. బాధితులు లేదా కేంద్రం రాహ్ వీర్‌గా పేర్కొనే బాధితులకు సహాయం చేసే బాటసారులు గానీ ప్రమాదం జరిగిన గంట లోపు ఈ నంబర్‌కు కాల్ చేయొడం ద్వారా పథకం ప్రయోజనాలు పొందొచ్చు. దగ్గర్లోని గుర్తింపు పొందిన ఆస్పత్రి వివరాలు తెలుసుకోవచ్చు. అవసరమైతే అంబులెన్స్ సహాయం కోరొచ్చు.మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ ఫండ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం.. సదరు నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు బాధితుడికి అయిన ఖర్చును రీయింబర్స్ చేస్తుంది. ప్రమాదానికి కారణమైన వాహనానికి ఇన్సూరెన్స్ ఉంటే.. జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు చేసిన కాంట్రిబ్యూషన్స్ ద్వారా పేమెంట్ చెల్లిస్తారు. హిట్ అండ్ రన్ కేసుల్లో.. అన్‌ఇన్సూర్డ్ వెహికిల్స్ కేసుల్లో ప్రభుత్వమే భరిస్తుంది. రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆమోదంతో.. ఆస్పత్రులకు 10 రోజుల్లో క్లెయిమ్స్ సెటిల్ చేస్తారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఫ్రెండ్ పేరు మీద రూ. 2 కోట్లు ఇన్సూరెన్స్ చేయించి..

## స్నేహితుల దుర్మార్గపు ఆలోచన, బయటపడిందిలా..



అమరావతి :స్నేహితులు తన పేరు మీద రూ.2 కోట్ల లైఫ్ ఇన్సూరెన్స్ చేయిస్తే.. ఎంత ప్రేమో అనుకున్నాడు. కానీ, అది ప్రేమ కాదని.. భయంకరమైన కుట్ర అని తెలుసుకునే లోపే ప్రాణాలతో పోరాడుతున్నాడు. తూర్పు గోదావరి జిల్లా ఎటపాకలో వెలుగులోకి వచ్చిన దారుణమిది. మేనత్తకు వచ్చిన అనుమానంతో ఈ కుట్ర బయటపడింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే..స్నేహమేరా జీవితం.. స్నేహమేర శాశ్వతం అనేది నిన్నటి మాట. మానవ సంబంధాలు అన్నీ ఆర్థిక సంబంధాలేనన్న పెద్దాయన మాటను నిజం చేస్తూ ప్రస్తుత రోజుల్లో అనేక ఘటనలు జరుగుతున్నాయి. ఈ తరహా ఘటనే తూర్పు గోదావరి జిల్లాలోనూ చోటుచేసుకుంది. అయితే ఆ స్నేహితులు వేసిన కన్నింగ్ ప్లాన్ బయటపడి ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. స్నేహితుడు తన పేరు మీద రూ. 2 కోట్లు ఇన్సూరెన్స్ చేయిస్తే.. ఫ్రెండ్స్‌కు తన మీద ఎంత ప్రేమో అనుకున్నాడా అమాయకుడు. కానీ, అది ప్రేమ కాదని.. దాని వెనుక భయంకరమైన కుట్ర ఉందని ఊహించలేకపోయాడు. తెలుసుకునే లోపే ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. తూర్పు గోదావరి జిల్లా ఎటపాకలో ఈ దారుణం చోటుచేసుకుంది.దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఎటపాక మండలం గన్నవరానికి చెందిన కట్టా యశ్వంత్ అనే యువకుడికి తల్లిదండ్రులు లేరు. వెనుకా, ముందూ కూడా ఎవరూ లేరనే ఉద్దేశంతో అతడి స్నేహితులు కొండా భాను ప్రకాష్, కట్టా సాయి దీపక్ ఓ దారుణమైన కుట్ర చేశారు. గతేడాది నవంబర్ నెలలో యశ్వంత్ పేరు మీద రూ.2 కోట్లు ప్రమాద బీమా చేయించారు. ముందుగా అనుకున్న ప్రకారం నామినీగా కట్టా సాయి దీపక్ పేరును చేర్చారు. అయితే యశ్వంత్ ఇంటి పేరు కట్టా కావటం వీరికి కలిసి వచ్చింది. ఆ తర్వాత యశ్వంత్‌ను హత్య చేసి, దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే.. తమకు బీమా సొమ్ము వస్తుందని దారుణమైన ప్లాన్ వేశారు.ప్లాన్‌లో భాగంగా ఫిబ్రవరి 14వ తేదీన యశ్వంత్‌ను తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని మోతే గ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ ముగ్గురూ కలిసి మద్యం తాగారు. ప్లాన్ ప్రకారం యశ్వంత్‌కు బాగా మద్యం తాగించిన అతనిస్నేహితులు.. ఆ తర్వాత తమ బైక్‌లపై బయల్దేరారు. ఈ సమయంలోనే స్కూటీ మీద వెళ్తున్న యశ్వంత్‌ను మార్గమధ్యంలో వెనుక నుంచి రాడ్డుతో కొట్టారు. దీంతో యశ్వంత్ స్కూటీ మీద నుంచి పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. యశ్వంత్ చనిపోయాడని భావించిన స్నేహితులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు.అయితే యశ్వంత్ మేనత్త రమకు ప్రమాదంపై అనుమానం కలిగింది. దీంతో ఆమె బూర్గంపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యశ్వంత్ స్నేహితులైన సాయి దీపక్, భాను ప్రకాష్‌పై రమ పోలీసుల వద్ద అనుమానం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో నిందితులునిజం అంగీకరించారు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే యశ్వంత్‌ను చంపేందుకు ప్రయత్నించామని చెప్పారు. వీరిద్దరినీ అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం యశ్వంత్ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. యశ్వంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెప్తున్నారు.

# మహిళపై మరిది అత్యాచారయత్నం..



అమరావతి :పల్నాడు జిల్లాలోని రొంపిచెర్లలో మహిళపై ఓ వ్యక్తి యాసిడ్ దాడికి యత్నించాడు. మహిళపై వరుసకు మరిది అయ్యే వ్యక్తే అత్యాచారానికి ప్రయత్నించాడు. మహిళ నిరాకరించటంతో యాసిడ్ పోయటానికి ప్రయత్నించాడు. తప్పించుకున్న మహిళ రొంపిచర్ల పోలీస్ స్టేషన్ చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు దాచేపల్లిలో అత్తపై అల్లుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన చోటుచేసుకుంది.పల్నాడు జిల్లా రొంపిచెర్లలో దారుణ ఘటన జరిగింది. రొంపిచర్ల మండలంలోని అన్నవరంలో ఓ మహిళపై యాసిడ్ దాడికి యత్నించాడో వ్యక్తి. బాధితురాలు పోలీసులకు వెల్లడించిన వివరాల ప్రకారం.. మహిళపై వరసకు మరిది అయ్యే శామ్యూల్ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించాడు. దీనికి మహిళ తీవ్రంగా ప్రతిఘటించింది. దీంతో మహిళపై యాసిడ్‌తో దాడి చేసేందుకు యత్నించాడు శామ్యూల్. బంధువుల సాయంతో అక్కడి నుంచి తప్పించుకున్న మహిళ.. పోలీసులను ఆశ్రయించింది. తనకు ప్రాణహాని ఉందంటూ రొంపిచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.మరోవైపు దాచేపల్లిలో అత్తపై దాడి చేశాడో అల్లుడు. దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణంగా తెలిసింది. శ్రీనివాసపురంలో ఉండే రవికుమార్ అనే వ్యక్తి మంగళవారం రోజున దాచేపల్లికి వచ్చాడు. బైక్ మీద దాచేపల్లిలోని అత్త లక్ష్మి ఇంటికి చేరున్న రవికుమార్.. అరుగు మీద కూర్చుని ఉన్న అత్త లక్ష్మిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయటంతో అక్కడి నుంచి రవికుమార్ పరారయ్యాడు.

మహిళ కేకలు విన్న చుట్టుపక్కల వారు వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో లక్ష్మికి గాయాలయ్యాయి. మరోవైపు ఈ ఘటన తర్వాత రవికుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ.. బాధితురాలి బంధువులు అద్దంకి-నార్కెట్‌పల్లి జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.రాత్రి 9 గంటల సమయంలో ఆందోళన చేపట్టడంతో రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. లక్ష్మి కుటుంబసభ్యులకు నచ్చజెప్పారు. మాట్లాడి న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో లక్ష్మి బంధువులు ఆందోళన విరమించారు. మరోవైపు కుటుంబ గొడవలే దాడికి కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఆ దిశగా కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

# ఏపీలో నిరుద్యోగులకు తీపికబురు.. మరో డీఎస్సీ ఫిక్స్.. ఎప్పుడు, ఎన్ని పోస్టులంటే




అమరావతి :ఏపీ ప్రభుత్వం కొత్తగా ఈ ఏడాది కూడా డీఎస్సీ నిర్వహణకు సిద్ధమైంది. ఉగాది సందర్భంగా డీఎస్సీకి సంబంధించిన ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులు ఖాళీల వివరాలను కూడా సేకరించినట్లు సమాచారం. ఈసారి డీఎస్సీలో మొత్తం 3,600 వరకు టీచర్ పోస్టుల్ని భర్తీ చేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు మరో శుభవార్త చెప్పింది.. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పినట్లుగానే.. ఈ ఏడాది మరో డీఎస్సీకి సిద్ధమైంది. ఉగాది పండగ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం కొత్త డీఎస్సీ ప్రకటించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి ఖాళీల వివరాలను సేకరించింది. మొత్తం 3,600 వరకు పోస్టులు ఉండొచ్చని చెబుతున్నారు. ఈ మేరకు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల వివరాలను అధికారులు సేకరించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో సంక్షేమ శాఖలకు సంబంధించిన స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ల నుంచి సమాచారం తీసుకున్నారు. వీటిలో కూడా కలిపి 1200 ఖాళీలు ఉంటాయట. వీటితో పాటుగా మున్సిపల్, పంచాయతీరాజ్, ప్రభుత్వ పాఠశాలల్లో 1,700 పోస్టులు ఉన్నాయట. స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులు 700 వరకు భర్తీ చేసే అవకాశం ఉంది అంటున్నారు. ఇవన్నీ కలిపి 3,600 వరకు పోస్టుల్ని భర్తీ చేయనున్నారని సమాచారం. గతేడాది ఏప్రిల్ నెలలో మొత్తం 16,347 పోస్టులకు డీఎస్సీ ప్రకటించగా.. వీటిలో 15,941 భర్తీ చేశారు, కొన్ని పోస్టులకు రిజర్వేషన్ల అభ్యర్థులు లేకపోవడంతో నిలిచిపోయాయి.వచ్చే నెలలోనే ఉగాది ఉంది.. అయితే ఈ డీఎస్సీకి సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయడం లేదని తెలుస్తోంది. ఈసారి డీఎస్సీకి కూడా గతేడాది డీఎస్సీకి ఇచ్చిన సిలబస్, మార్గదర్శకాలనే అమలు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే వెబ్‌సైట్‌లో ప్రత్యేక డీఎస్సీ సిలబస్‌ను అందుబాటులో ఉంచారు అధికారులు. అయితే ప్రభుత్వం కొత్త డీఎస్సీలోని అన్ని పోస్టులకు ఆంగ్ల భాష ప్రావీణ్యం పరీక్ష, కంప్యూటర్ ప్రావీణ్యం పరీక్ష నిర్వహించాలని భావించారట. అయితే ఇప్పుడు తగినతం సమయం లేకపోవడంతో ఈ నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు 2,600 వరకు ఉన్నారు. వీరంతా కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రత్యేక అవసరాలున్న పిల్లలు చదువుతున్న స్కూల్స్‌లో పనిచేస్తున్నారు. అయితే వీరిలో సుమారు 800 మందికి మినిమం టైం స్కేల్ అమలు చేయనున్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలతో అన్ని అర్హతలూ ఉన్నవారికి అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే వీరికి పదేళ్ల సర్వీసుతో పాటుగా టెట్ వంటివి అర్హతలుగా నిర్ణయించారట అధికారులు. ఈ అర్హతలు ఉన్నవారికి మినిమం టైం స్కేల్ అమలు చేస్తారని చెబుతున్నారు. ఒకవేళ వీరిలో ఎవరికైనా పర్మినెంట్ ఉద్యోగం కావాలంటే.. వీరు కూడా డీఎస్సీ రాయాల్సిందే. ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న టీచర్లకు స్పెషల్ డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వడంపై ఆలోచన చేసినట్లు తెలుస్తోంది.. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తం మీద కొత్త డీఎస్సీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది.. దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. ఏపీలోని ఈ జిల్లాల్లో వర్షాలు



అమరావతి :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు. ఇది శ్రీలంక వైపు కదులుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నెల 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం అంచనా వేస్తున్నారు. అయితే ఏపీలో ఈ శనివారం, ఆదివారం, సోమవారం వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్నారు. అంతేకాదు రాష్ట్రంలో ఎండల తీవ్రత కూడా పెరిగింది.. అటు పొగమంచు కొనసాగుతోంది.ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. ఈ అల్పపీడనం శ్రీలంక వైపుగా కదులుతోంది.. ఇవాళ తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందని అంచనా వేస్తోంది వాతావరణశాఖ. ఈ అల్పపీడనం కొనసాగుతుండగానే.. ఈ నెల 21న (శనివారం) బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. కొన్ని వాతావరణ మోడళ్లు కూడా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. ఈ అల్పపీడనం ఈ నెల 23 (సోమవారం) నాటికి శ్రీలంక తీరం వైపు కదులుతుందని అంచనాలు ఉన్నాయి.బంగాళాఖాతంలో శనివారం ఏర్పడే ఈ అల్పపీడనంపై రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అయితే ఈ నెల 21 , 22, 23 తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ శనివారం నుంచి మూడు రోజులు రాయలసీమ జిల్లాల్లో.. అలాగే ఈ నెల 22 నుంచి రెండు రోజులపాటు దక్షిణ కోస్తాలోని నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయి అంటున్నారు.ఇవాళ ఏపీలోని పలు జిల్లాల్లో పొగమంచు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు అంటున్నారు. రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తగ్గొచ్చని అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎండ తీవ్రత పెరుగుతోంది.. బుధవారం కర్నూలులో రాష్ట్రంలోనే అత్యధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రత 34.4 డిగ్రీలుగా నమోదైంది. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం రాత్రి నుంచి ఉదయం వరకు చలి, పొగమంచు తీవ్రత కొనసాగుతోంది. అయితే పగటి పూట మాత్రం ఎండల తీవ్రత కనిపిస్తోంది. గత కొన్ని రోజులుగా ఎండల తీవ్రత పెరిగింది.. ఫిబ్రవరి నెలలోనే ఏకంగా 35 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఫిబ్రవరి నెలలోనే ఎండల పరిస్థితి ఇలా ఉంటే.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని జనాలు భయపడుతున్నారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందంటున్నారు.

# ఏపీలో రైతులకు కొత్త రూల్ గురించి తెలుసా.. ప్రతి నెలా 9వ తేది వరకే ఛాన్స్



అమరావతి : ఏపీ ప్రభుత్వం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పాసుపుస్తకాలకు సంబంధించిన ఈ కేవైసీ విషయంలో ఓ రూల్ అమలవుతోంది. ప్రతి నెలా 9తేదీ వరకే ఈకేవైసీ చేస్తున్నారు.. ఆ తర్వాత రైతుల వచ్చినా సరే ఈకేవైసీ చేయడం లేదు. అయితే రైతులు ఈ కేవైసీ విషయంలో రూల్ సరికాదు అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పాసుపుస్తకాలకు సంబంధించి రైతుల దగ్గర నుంచి ఈకేవైసీ చేసుకోవడానికి ప్రతి నెలా 9వ తేదీ వరకే అవకాశం కల్పిస్న్?న్నారు. ఒకవేళ 9వ తేదీ వచ్చిన తర్వాత ఈకేవైసీ కోసం వచ్చే రైతుల్ని అధికారులు వెనక్కు పంపిస్తున్నారు. ఈకేవైసీ మళ్లీ తీసుకుని కొత్త పాసుపుస్తకాలు ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదు అంటున్నారు రైతులు. ఈ రూల్‌తో రైతులు ఇబ్బందిపడతున్నారు. అయితే అధికారులు 9వ తేదీ తర్వాత యాప్ పనిచేయడం లేదని చెబుతున్నారట. రైతులు ఈకేవైసీ ఎప్పుడు తీసుకుంటారు... పాసు పుస్తకాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే తమకు తెలియదంటున్నారట.రాష్ట్రంలో 4,783 గ్రామాల్లో రీసర్వే పూర్తయిన చోట కొత్తగా రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 2 నుంచి 9 వరకు మొత్తం 22.33 లక్షల పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అయితే ఈ బుక్స్‌లో తప్పులు దొర్లాయి.. రైతుల పేర్లు, పొలం విస్తీర్ణం, మొబైల్ నంబర్లు, చనిపోయిన వారి పేర్లతో పాస్‌బుక్స్ ప్రింట్ చేయడం వంటివి చేశారు. రైతులు ఆ తప్పుల్ని సరిచేసి బుక్స్ పంపిణీ చేయాలని కోరారు.. చంద్రబాబు కూడా తప్పుల్ని సరిచేయాలని ఆదేశించారు. రెవెన్యూశాఖ రీసర్వే పూర్తయిన చోట నియోజకవర్గంలో రెండు గ్రామాలలో తప్పులను సరిదిద్దాలని ఆదేశించింది.రైతులకు సంబంధించిన భూముల వివరాలను నెల ముందే తీసుకుని.. ఈకేవైసీ పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాతే పాసు పుస్తకాలను ప్రింటింగ్ కోసం పంపాలి. ప్రతి నెలా 2వ తేదీ నుంచి 9వ తేదీ లోగా ఆ బుక్స్‌ను భూ యజమానులకు పంపిణీ చేయించాలి. ఈ నెలలో మొత్తం 280 గ్రామాల పరిధిలో 1.83 లక్షల పాసు పుస్తకాల పంపిణీ చేస్తున్నారు. వచ్చే నెలలో కూడా ఇలాగే పాసుపుస్తకాలను అందజేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే గ్రామాల్లో వీఆర్వోలు ముందుగా పూర్తి వివరాలతో పాసు పుస్తకాల కాపీలు అందించి.. వాటిలో వివరాలన్నీ సక్రమంగా ఉన్నాయో లేదో ధ్రువీకరించుకోవాలి. వచ్చే నెలలో పంపిణీ చేసే పాసుపుస్తకాల కోసం ఈ నెల 9 వరకే ఈకేవైసీకి అవకాశం ఇచ్చారు. అయితే ఈ నెల 10 తర్వాత రైతుల నుంచి ఈకేవైసీ తీసుకోలేదు. అందుకే గడువు లేకుండా ఎప్పుడైనా ఈకేవైసీ తీసుకుని.. పాస్ పుస్తకాలు ఇచ్చేలా విధానం అమలు చేస్తే బావుంటుందని రైతులు చెబుతున్నారు. మొత్తం మీద పాసుపుస్తకాల విషయంలో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరి అధికారులు ఈ పాస్‌బుక్స్‌కు సంబంధించిన సమస్యను ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# AP Delegation Studies Goa Model to Transform Bapatla Coast into a World-Class Tourism Destination



ROYAL JOURNALISM (Bapatla), February 19: A high-level delegation from Andhra Pradesh, led by Dr. Vinod Kumar V, I.A.S., began a four-day exposure visit to Goa to study best practices in coastal tourism development, with a vision to replicate successful models along the Bapatla coastline.Courtesy Call on GovernorThe delegation called on His Excellency the Governor of Goa, Shri Pusapati Ashok Gajapathi Raju, and briefed him on the purpose of the visit. The team highlighted the proactive initiatives of the Government of Andhra Pradesh to develop the Bapatla coast, in line with the vision of the Hon'ble Chief Minister Shri N. Chandrababu Naidu.The Governor shared valuable insights, stressing the need for:• High-quality hospitality standards• Tourist-friendly administrative systems• Creation of innovative and experience-based tourism productsHe observed that Bapatla possesses strong natural potential and can emerge as a significant coastal tourism hub with proper planning and execution.Field Visit to Iconic BeachesThe delegation visited the internationally renowned Calangute Beach and Baga Beach, accompanied by officials from the Goa Tourism Department.During interactions with beach shack operators and officials, the team gathered detailed information on:Shack allotment procedures Licensing and operational guidelines• Seasonal tourism management practicesTourist Safety Mechanisms



StudiedAt the Tourist Police Station located at Calangute Beach, officials explained the structure and functioning of the dedicated Tourist Police system, including safety surveillance, grievance handling, and crowd management strategies designed to ensure a secure and welcoming environment for visitors.Lifeguard & Coastal Rescue SystemsThe delegation held extensive discussions with representatives of Drishti Marine, the agency entrusted with coastal rescue and safety operations across Goa. Key areas of discussion included: Scientific deployment of lifeguardsEmergency response protocols• Public awareness measures for beach safetyThe possibility of adopting similar safety frameworks along the Bapatla coast was explored. Sustainable Beach Management Officials also reviewed the beach cleaning and environmental management practices implemented by Eco Stan Private Limited. The company detailed its mechanised cleaning systems, waste segregation processes, and operational challenges in maintaining pristine coastal stretches.Maritime Tourism RegulationsThe delegation met officials of the Captain of Ports Department to understand regulatory procedures governing river cruises, boating activities, and maritime tourism. Discussions focused on clearance mechanisms, safety compliance, and issuance of No Objection Certificates (NoCs).Towards a New Coastal VisionThe exposure visit offered comprehensive insights into Goa's integrated tourism model — combining hospitality, safety, environmental sustainability, and regulatory efficiency. The learnings are expected to play a crucial role in shaping a structured, safe, and sustainable tourism ecosystem for the Bapatla coastline.

# శాసనసభ పర్యటనకు నూజివీడు విద్యార్థులు...ఆప్యాయంగా పలకరించిన మంత్రులు

- విద్య, క్రీడల్లో బాగా రాణించాలని సూచించిన మంత్రులు..
- పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపితే ఆర్థికసాయం చేస్తానని మంత్రి పార్ధసారధి హామీ...
- ఐఐటీ ర్యాంకులు సాధించిన వారికి పెద్దమొత్తంలో ఆర్థికసాయం ఇస్తానని భరోసా
- సంతోషం వ్యక్తం చేసిన నూజివీడు నియోజకవర్గ విద్యార్థులు...



నూజివీడు/ఏలూరు ఫిబ్రవరి:19

ఏపీ శాసనసభ వ్యవహారాలను పరిశీలించి, అవగాహన పొందేందుకు రాష్ట్ర శాసనసభ ఇచ్చిన అవకాశం మేరకు ఈరోజు ఉదయం నూజివీడు నియోజకవర్గం నుండి 40మంది విద్యార్థులు శాసనసభ పర్యటనకు వెళ్లడం జరిగింది. శాసనసభ వ్యవహారాలను వీఐపీ గ్యాలరీలో ఉండి పరిశీలించిన విద్యార్థులు బయటకు వచ్చిన అనంతరం వారితో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మరియు రాష్ట్ర బీసీసంక్షేమశాఖ మంత్రి సవితమ్మ సరదాగా ముచ్చటించారు. విద్యార్థులతో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.విద్యార్థి దశలోనే రాష్ట్ర శాసనవ్యవస్థపై,చట్టాలపట్ల అవగాహన పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఈ అవకాశాన్ని మన రాష్ట్ర విద్యార్థులకు అందిస్తోందన్నారు. రాష్ట్ర సంక్షేమం కోసం ప్రభుత్వం చట్టాలు ఎలా చేస్తుంది? ప్రజా సమస్యల మీద శాసనసభలో ఎలాంటి చర్చలు చేస్తుంది? ప్రజల హక్కులు, చట్టాలపై ఎలాంటి చర్చలు జరుగుతాయి అనే ప్రతి అంశాన్ని విద్యార్థులు గమనించి, అవగాహన పొందాలనేది దీని ఉద్దేశం. విద్యార్థి దశలో వీటిపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ఆసక్తి ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ మరింత ఉత్తమంగా చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలంటే ఇది ఒక మంచి ప్రయత్నం అని సూచించారు.

**పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చాటితే ప్రోత్సాహకాలు :** నూజివీడు నియోజకవర్గంలో 10వ తరగతి చదివే విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటితే వారిలో మొదటి ఐదుగురికి కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు నుండి ఆర్థికసాయం అందిస్తామన్నారు. పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.25వేలు, రెండవ స్థానంలో నిలిస్తే రూ.15వేలు, మూడవ స్థానంలో నిలిస్తే రూ.10వేలు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన వారికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం ఇప్పటికే అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు తెలియజేసారు. అదేవిధంగా ఐఐటీ ర్యాంకులు సాధిస్తే పెద్దమొత్తంలో ఆర్థికసాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఐఐటీ ర్యాంకులు సాధించిన ఎస్టీ విద్యార్థులకు 1లక్ష రూపాయలు, ఎస్సీ విద్యార్థులకు రూ.75వేలు, బీసీ విద్యార్థులకు రూ.50వేలు, ఓసీ విద్యార్థులకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. పదోతరగతి విద్యార్థులు వీటిని దృష్టిలో పెట్టుకుని బాగా చదవాలని కోరారు.

**3నెలలు నారా లోకేష్ విద్యామృతం :** నూజివీడు నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు 3నెలల ముందు నుండి కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు నుండి ప్రతిరోజు సాయంత్రం పాఠశాలల్లో "నారా లోకేష్ విద్యామృతం" పేరుతో పౌష్టికాహారాన్ని స్నాక్స్ రూపంలో అందిస్తున్నామని బాగా కష్టపడి చదివే విద్యార్థులకు మరింత శక్తి ఉండాలనే సదుద్దేశంతో నా సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రతి అవకకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి, విద్యలో రాణించాలని మంత్రివర్యులు విద్యార్థులకు సూచించారు.

**విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి – మంత్రి సవితమ్మ**

శాసనసభకు వెళ్లిన నూజివీడు విద్యార్థులతో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ సరదాగా కాసేపు ముచ్చటించారు. ఎలా చదువుతున్నారని విద్యార్థులను మంత్రి సవితమ్మ అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుతున్నాం అని చెప్పిన విద్యార్థులతో సవితమ్మ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులంతా బాగా రాణించాలని సూచించారు. క్రీడారంగంలోనూ భవిష్యత్తులో చాలా మంచి అవకాశాలు వస్తాయని, వాటిని కూడా అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏ సబ్జెక్టు మీద బాగా మక్కువ ఉందో.ఆ సబ్జెక్టుపై బాగా శ్రద్ధ పెట్టి చదవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సూచించారు. తదనంతరం విద్యార్థులతో మంత్రులు పార్థసారథి, సవితమ్మ ఫోటోలు దిగి విద్యార్థులకు సంతోషాన్ని నింపారు.

# సామాజిక సమతుల్యతే లక్ష్యం..!

## పార్లమెంట్ అనుబంధ సంఘాలపై టీడీపీ వేగవంతమైన కసరత్తు

రాయల్ జర్నలిజం ( మంగళగిరి) ఫిబ్రవరి 19: పార్లమెంట్ అనుబంధ సంఘాల నియామకాలపై తెలుగుదేశం పార్టీ వేగంగా కసరత్తు ప్రారంభించింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం కీలక సమావేశం నిర్వహించి విస్తృతంగా చర్చలు జరిపారు.జోన్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నక్క ఆనంద్ బాబు, బిఎన్ విజయ్ కుమార్, వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎం ఎం కొండయ్య పాల్గొన్నారు. బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ కూడా హాజరయ్యారు.అదేవిధంగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ లతో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపారు. నియామకాల ప్రక్రియలో అనుభవం, సామర్థ్యం, ప్రాంతీయ సమతుల్యతతో పాటు సామాజిక న్యాయం ప్రధాన ప్రమాణాలుగా ఉండాలని నేతలు అభిప్రాయపడ్డారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు మరియు మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించేలా సమగ్ర ప్రతినిధిత్వం ఉండాలని ఏకాభిప్రాయం వ్యక్తమైంది. పార్టీ వ్యవస్థాపక సిద్ధాంతాలకు అనుగుణంగా సమతుల్యతను



పాటిస్తూ తుది జాబితా సిద్ధం చేయాలని నిర్ణయించారు.ఈ నెల 22వ తేదీ నాటికి తుది జాబితాను సిద్ధం చేసి అధిష్టానానికి సమర్పించనున్నట్లు ఎమ్మెల్సీ చిరంజీవి తెలిపారు. సామాజిక సమీకరణతో బలమైన సంస్థాగత నిర్మాణం లక్ష్యంగా టీడీపీ ముందడుగు వేస్తోంది.

# సూర్యలంక అభివృద్ధి కోసం కలెక్టర్ బృందం గోవా పర్యటన



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి బృందం, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ నేతృత్వంలో నాలుగు రోజుల అధ్యయన పర్యటన నిమిత్తం గోవా రాష్ట్రానికి చేరుకుంది. పర్యటనలో భాగంగా గురువారం ప్రతినిధి బృందం మొదటగా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ పర్యటన ఉద్దేశ్యం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము బాపట్ల తీర ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలను వివరించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో బాపట్ల తీరాన్ని పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గోవా గవర్నర్ విలువైన సూచనలు చేస్తూ, నాణ్యమైన ఆతిథ్య సదుపాయాలు, పర్యాటకులకు అనుకూలమైన వ్యవస్థలు, కొత్త తరహా పర్యాటక అనుభవాల సృష్టి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో తీర ప్రాంతానికి పర్యాటక అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు.తదుపరి ప్రతినిధి బృందం గోవా పర్యాటక శాఖ అధికారులతో కలిసి కాలంగుటే బీచ్ బాగా బీచ్ల ను సందర్శించారు. అక్కడ బీచ్ షాక్ నిర్వాహకులు, అధికారులతో సమావేశమై, షాక్‌ల కేటాయింపు విధానం, నిర్వహణ పద్ధతులు, సీజనల్ కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే గోవా టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పర్యాటక పోలీసుల పాత్ర, భద్రతా చర్యలు, పర్యాటకులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సిబ్బందితో చర్చించారు. గోవా తీర ప్రాంతంలో రక్షణ మరియు భద్రతా చర్యలు చేపడుతున్న దృష్టి మెరైన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై, లైఫ్ గార్డ్‌ల నియామకం, భద్రతా ప్రోటోకాల్‌లు, బాపట్ల తీర ప్రాంతంలో అలాంటి విధానాలను అమలు చేసే అవకాశాలపై చర్చించారు. తదుపరి గోవా తీర ప్రాంత శుభ్రత బాధ్యతలు నిర్వహిస్తున్న ఎకో స్టార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు బీచ్ శుభ్రత నిర్వహణ విధానాలు, ఎదురయ్యే సవాళ్లపై వివరించారు. అదేవిధంగా, నదీ క్రూజ్‌లు, బోటింగ్ మరియు ఇతర సముద్ర పర్యాటక కార్యకలాపాలకు అనుమతులు, క్లియరెన్స్‌లు, ఎన్‌ఓసీలు జారీ చేసే విధానాలపై తెలుసుకునేందుకు కెప్టెన్ ఆఫ్ పోర్ట్స్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా గోవా రాష్ట్రంలో అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి, బాపట్ల తీర ప్రాంత అభివృద్ధికి అనువైన విధానాలను రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Indian Female Legend Humiliated In US: When And Why?



One of the most respected Indian tech entrepreneurs and philanthropist Sudha Murthy revealed the story about when she was absolutely humiliated at the airport in the United States.Sudha Murty recently spoke in the Rajya Sabha during the discussion on the Union Budget and recounted a personal experience from her first visit to the United States in 1979.She said that when she arrived at Boston Logan International Airport for immigration and customs clearance, she was subjected to a long series of questions by an immigration officer.He asked her why she was travelling, how long she would stay, if she had return tickets, where her husband lived in the U.S., and even what his salary was. When she said she planned to stay for six months with her husband, the official granted her a three-month stay without explanation.Murty said that during customs checks, she was asked about her attire and treated in a manner that made her feel “sad and humiliated,” as though she were from a place with “no history, no culture, no money.” She pointed out that at the time, India’s global image was not well understood abroad and that such treatment reflected that misconception.In contrast, she said her recent travel experiences to the U.S. and Canada have been much more respectful, with officers greeting her warmly and showing appreciation for Indians’ contributions to the world.

# Indians Abused In US: Rate Goes Up, What Next?




The volume of the Indian population travelling to the United States has been going up every month, and this is naturally triggering the domestic American population. Subsequently, there is reportedly a sharp rice in the India population getting abused and slurred at by the U.S. folk.A recent report highlights how the debate around the H-1B visa in the United States is no longer just about jobs and wages but is increasingly linked to rising anti South Asian hate speech.The H-1B visa program allows American companies to hire skilled foreign professionals, especially in fields like technology, engineering, and research.A large number of these visa holders are Indian nationals working in the tech sector. While criticism of the program has existed for years, recent discussions have taken a sharper and more hostile tone online and in public forums.The article points to a tense public meeting in Frisco, where some speakers made inflammatory remarks about Indian professionals and immigration. Community leaders later condemned the rhetoric, saying it unfairly targeted a specific ethnic group rather than focusing on policy concerns.The broader political climate has also played a role. Immigration policies and proposals under former President Donald Trump, including calls for higher visa fees and stricter rules, have intensified the conversation.Advocacy groups warn that turning a policy debate into a cultural or racial issue risks fueling discrimination. They stress that discussions about immigration reform should remain focused on economics and law, not ethnicity or identity.

# Indian Couple Arrested For Human Trafficking In USA!



In what could be considered an extremely shocking incident, an Indian couple has been arrested by the United States authorities for organising a human trafficking operation. This apprehension happened in Dallas and the same was confirmed by the legal authorities.An Indian couple has been arrested in the United States on serious charges related to human trafficking and immigration violations. The arrests were carried out by U.S. Immigration and Customs Enforcement officials as part of an ongoing crackdown on illegal smuggling networks.According to authorities, the couple was taken into custody in Houston and is accused of being involved in a large scale human smuggling operation.The charges reportedly include human trafficking, document fraud, and overstaying their visas. Officials believe the pair played a key role in facilitating the illegal movement of individuals into the country.While the identities of the accused have not been publicly disclosed, investigators described the case as significant and part of a broader effort to dismantle organized smuggling rings operating within Texas.ICE officials stated that such enforcement actions are aimed at protecting vulnerable individuals from exploitation and ensuring that immigration laws are strictly followed.The case remains under investigation, and further legal proceedings are expected in the coming weeks. Authorities have reiterated that human trafficking and related offenses will be pursued aggressively under federal law.

# Why Americans Going After Lord Hanuman Now?




Lord Hanuman is one of the most sacred and religiously significant deities in the Hindu religion by a comfortable margin. However, this aspect has no landed in a controversy, and it has something to do with the latest developments in the United States.A political row has erupted in the United States after a conservative activist sparked controversy by targeting a large Hindu statue in Sugar Land.The 90-foot statue of Lord Hanuman, known as the Panchaloha Abhaya Hanuman and located at the Shri Ashtalakshmi Temple, has stood in the city since 2024 as one of the tallest Hindu monuments in North America.Carlos Turcios, a Republican activist associated with the MAGA movement, posted a video of the statue on his social media account and described it as evidence of “Third World aliens” taking over Texas and the United States. In his post, he questioned why such a monument existed in America and urged people to “stop the invasion.”Turcios’ remarks drew immediate backlash online. Critics accused him of promoting xenophobia and misunderstanding religious freedom in the country. Many pointed out that the statue was built on private property through community donations and represents religious expression rather than political influence.Supporters of the temple stressed that the monument symbolizes devotion, strength, and peace, and defended the rights of Indian-American communities to celebrate their heritage without facing discrimination.

# It’s Official: Bill Gates Exits Delhi AI Summit Without Speech!



It is already known that the Indian government is prestigious holding the ongoing AI summit in Delhi and had invited global leaders to the same. Incidentally, Microsoft chief Bill Gates is one of the special invite to the event and he arrived in India a couple of days ago.But, Bill Gates will no longer deliver his keynote address at the India AI Impact Summit 2026, according to an official statement released on Thursday by the Gates Foundation India office.The announcement was shared through the foundation’s official account, which stated that after careful consideration, and to ensure the focus remains on the summit’s key priorities, Mr. Gates will not be speaking at the event as originally scheduled. No further details were provided about the reason behind the decision.The foundation clarified that it will continue to participate in the summit. Ankur Vora, President of the Africa and India Offices, will represent the organization and is expected to address the gathering later in the day.The India AI Impact Summit 2026 is a major platform bringing together policymakers, technology leaders, innovators, and industry experts to discuss the future of artificial intelligence and its impact on society and economic growth.While Gates’ absence has drawn attention, the foundation reiterated its commitment to supporting AI driven development initiatives and ongoing collaborations in India and other regions. People are speculating that the presence of Bill Gates name in the recently released Epstein files could be the reason behind his exit now. But this is not official yet.Simple, Stylish, Stunning: Samantha’s Perfect Workday Look!







# టీమిండియా చెత్త రికార్డు-ఐర్లాండ్ తర్వాత మనమే..!



టీ20 వరల్డ్ కప్ లో భాగంగా ఇప్పటికే సూపర్ 8 బెర్తులు ఖరారయ్యాయి. గ్రూప్ దశలో అత్యధిక విజయాలతో భారత్ (అఅఙఖు)తో పాటు మరో ఏడు జట్లు సూపర్ 8కు అర్హత సాధించాయి. టీమిండియా అయితే ఆడిన నాలుగు మ్యాచ్ ల్లోనూ గెలిచి అజేయంగా సూపర్ 8లోకి అడుగుపెట్టింది. సొంత గడ్డపై అలవోకగా విజయాలు సాధిస్తూ టైటిల్ రేసులో మరో అడుగు వేసిన సూర్య సేనకు ఇప్పుడు ఓ విషయంలో మాత్రం టెన్షన్ పెరుగుతోంది. ఇదే విషయాన్ని భారత మాజీ పేసర్ వరుణ్ ఆరోన్ బయటపెట్టాడు.టీ20 వరల్డ్ కప్ లో టీమిండియా ఇప్పటివరకూ ఆడిన నాలుగు మ్యాచ్ లలో విజయాలు సాధించినా చెత్త ఫీల్డింగ్ తో పరువు పోగొట్టుకుంది. ఈ నాలుగు మ్యాచ్ లలో కలిపి భారత్ ఏకంగా 9 క్యాచ్ లు వదిలేసింది. ఈ టోర్నీలో 10 క్యాచ్ లు వదిలేసిన ఐర్లాండ్ తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. చివరికి ఆరు క్యాచ్ లు వదిలేసి నమీబి యా కూడా ఫీల్డింగ్ లో భారత్ కంటే మెరుగ్గానే ఉంది. దీంతో టీమిండియా ఫీల్డింగ్, క్యాచ్ లు జారవిడవడంపై చర్చ జరుగుతోంది.బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగైన ప్రదర్శనతో ఫీల్డింగ్ తప్పిదాల్ని ప్రస్తుతానికి కవర్ చేస్తున్నా సూపర్ 8 దశలో ఇదే అతి పెద్ద సమస్యగా మారబోతోందన్న ఆందోళన మొద లైంది. ఇదే విషయాన్ని భారత మాజీ పేస్ బౌలర్ వరుణ్ ఆరోన్ కీలకంగా ప్రస్తా వించాడు. ఇది భారీ సమస్య అని తెలిపాడు. గత 12 నెలల్లో లేదా బహుశా 18 నెలల్లో భారత్ ఇప్పటివరకు అత్యంత చెత్త క్యాచింగ్ జట్టు అని తేల్చేశాడు. మనోళ్ల క్యాచింగ్ శాతం 70 కంటే తక్కువన్నాడు. ప్రతి మ్యాచ్‌లో కనీసం 2-3 క్యాచ్‌లను వదిలేస్తున్నారని, సూపర్ 8, సెమీఫైనల్స్ స్థాయిలో ఆడుతున్నప్పుడు ఇప్పటికైనా మన ప్లేయర్లు కీలకమైన క్యాచ్‌లను వదిలేయరని ఆశిస్తున్నట్లు ఆరోన్ తెలిపాడు.

# 'తొక్కలో సిఫార్సు ప్లేయర్ గాడివి.. నువ్వు కూడా..!'




పాకిస్థాన్ క్రికెట్లో సీనియర్లు, ప్రస్తుత ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ముఖ్యంగా టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌పై పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత మాజీ ఆటగాళ్లు ప్రస్తుత జట్టును తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ చేసిన ఓ కామెంట్ పాక్ మాజీ దిగ్గజాలకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది.భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి తర్వాత బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిద్, షాదాబ్ ఖాన్లను జట్టు నుంచి తొలగించాలని మాజీలు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన షాదాబ్ ఖాన్.. "విమర్శించడం అనేది మా చేతుల్లో లేదు. మాజీ ఆటగాళ్లకు వారి సొంత అభిప్రాయాలు ఉంటాయి. వారు లెజెండ్స్ కావచ్చు, కానీ మేము చేసిన పనిని వారు కూడా చేయలేకపోయారు. ప్రపంచకప్‌లో మేము భారత్‌ను ఓడించాం (2021లో). విమర్శలు క్రికెట్ చరిత్రలో భాగమే." అని వ్యాఖ్యానించాడు. తాము 2021 టీ20 ప్రపంచకప్‌లో భారత్‌ను ఓడించామని, గతంలోని లెజెండ్స్ ఆ పని చేయలేకపోయారని షాదాబ్ పరోక్షంగా ఎద్దేవా చేశాడు.షాదాబ్ వ్యాఖ్యలపై పాక్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ టీవీ షోలో నిప్పులు చెరిగారు. షాదాబ్ ఖాన్ మామగారైన దిగ్గజ స్పిన్నర్ సక్లయిన్ ముస్తాక్‌ను ఉదాహరణగా తీసుకుంటూ బాసిత్ అలీ షాకింగ్ కామెంట్స్ చేశారు. "సక్లయిన్ మ్యాచ్ విన్నర్ కాదా? సక్లయిన్ లాంటి బౌలర్ జేబులో షాదాబ్ లాంటి వాళ్లు 10 మంది ఉండేవారు. ఇప్పుడున్నది ఒక్కడే.. కానీ పదిమంది ఉన్నా సక్లయిన్ ముందు తక్కువే. 90వ దశకంలో లేదా 2000వ దశకంలో ఆటగాళ్లు కేవలం పెర్ఫార్మెన్స్ చూసి సెలెక్ట్ అయ్యేవారు, సిఫార్సులతో కాదు." అని బాసిత్ అలీ మండిపడ్డారు.ప్రస్తుత కోచ్ మైక్ హెస్సన్‌కు షాదాబ్ అప్తుడన్న ఉద్దేశంతో బాసిత్ అలీ మరిన్ని విమర్శలు చేశారు. "చిన్న జట్లు (నమీబియా వంటివి) వచ్చినప్పుడు బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందు వరుసలో వస్తాడు. అదే భారత్ లాంటి పెద్ద జట్లపై ఒక ఓవర్లో 17 పరుగులు ఇచ్చి కనీసం ఫీల్డింగ్ కూడా సరిగ్గా చేయలేదు. జట్టులో ఇంజమామ్ లేదా వకార్ యూనిస్ ఉంటే ఇలాంటి ప్రయోగాలు జరిగేవి కావు" అని విమర్శించారు.గతంలో పాకిస్థాన్ 'ఏ' జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్ళినప్పుడు జరిగిన ఓ సంఘటనను బాసిత్ అలీ గుర్తు చేసుకున్నారు. "షాదాబ్ ఎప్పుడూ మొబైల్ ఫోన్లకు అతుక్కుపోయేవాడు. నేను అతని దగ్గర ఉన్న రెండు మొబైల్ ఫోన్లను లాక్కుని, ఫోన్ వాడకూడదని ఆజ్ఞాపించాను" అని బాసిత్ అలీ వెల్లడించారు. మైదానంలో ఫోన్లు వాడటం నిషిద్ధం కావడంతో షాదాబ్ ఏదైనా అక్రమాలకు పాల్పడుతున్నాడా అనే అనుమానాలను బాసిత్ అలీ కామెంట్స్ రేకెత్తిస్తున్నాయి.

# కాంట్రవర్సీ ప్రశ్నలకు శ్రీ విష్ణు, రథన్ ఏమన్నారంటే..



టాలీవుడ్ లో ఒక డిఫరెంట్ ట్రెండ్ లో సినిమాలు చేసే అతికొద్ది మంది యువ హీరోల్లో శ్రీవిష్ణు ఒకరు. వెరైటీ కాన్సెప్ట్‌లుతో కామెడీ టైమింగ్ పక్కాగా ఉండేలా చూసుకుంటాడు. ఇప్పుడు అతని నుంచి రాబోతున్న కొత్త సినిమా 'విష్ణు విన్యాసం' మీద అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. రీసెంట్గా జరిగిన టీజర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఇక ఈసారి కూడా ఒక క్రేజీ ఎంటర్టైనర్ గ్యారెంటీ అనిపిస్తోంది. వరుస హిట్లతో ఫుల్ జోష్‌లో ఉన్న శ్రీవిష్ణు, ఇందులో జాతకాలను అతిగా నమ్మే క్యారెక్టర్‌లో నవ్వించబోతున్నాడు.ఈవెంట్‌లో శ్రీవిష్ణు మాట్లాడుతూ ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. టీజర్‌లో వచ్చే కొన్ని డైలాగులు చూసి "ఏంటి ఇంత పవిత్రమైన పేరు పెట్టి ఇలాంటి మాటలు వాడారు?" అని అడిగిన ప్రశ్నకి అతను తనదైన స్టైల్లో సమాధానం ఇచ్చారు. అంత పద్ధతిగా ఉండే బుద్ధిమంతుడైన కుర్రాడితో కూడా అలాంటి మాటలు చెప్పించిందంటే, సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ ఎంత 'శివంగి'లా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని, అది థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయమని చెప్పారు.ఇక ఈ సినిమాకు మ్యూజిక్ ఇస్తున్న రథన్ గారి గురించి కూడా ఈవెంట్‌లో ఒక చర్చ జరిగింది. జర్నలిస్టులు అతని గురువు ఏఆర్ రెహమాన్ గారు రీసెంట్గా చేసిన కామెంట్స్ గురించి, అలాగే ఇండస్ట్రీలో ఉన్న పార్షియాలిటీ గురించి అడిగారు. దానికి రథన్ చాలా హుందాగా స్పందించారు. తన గురువు గారి వ్యక్తిగత విషయాల గురించి తను మాట్లాడనని, తన వరకు మాత్రం తన టాలెంట్‌ని నమ్మి ఛాన్స్ ఇచ్చిన శ్రీవిష్ణు, డైరెక్టర్ మారుతి గారికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు.రథన్ అర్జున్ రెడ్డి తరువాత తన గురించి వస్తున్న కొన్ని రూమర్లపై కూడా క్లారిటీ ఇచ్చారు. తను ఆస్ట్రేలియా నుండి వచ్చానని, సంవత్సరానికి ఒక్క సినిమానే చేస్తానని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. మ్యూజిక్ మీద ఉన్న ప్యాషన్‌తోనే ఇక్కడికి వచ్చానని, తనని ఆదరించిన తెలుగు పరిశ్రమ తనకు అమ్మ లాంటిదని ఎమోషనల్ అయ్యారు. తన భార్య కూడా తెలుగు అమ్మాయేనని, తన మ్యూజిక్‌ని నమ్మి ఎవరు పిలిచినా వర్క్ చేయడానికి తను ఎప్పుడూ రెడీ అని చాలా సింపుల్‌గా చెప్పారు.ఈ సినిమాలో శ్రీవిష్ణుకు జోడీగా నయన సారిక నటిస్తోంది. టీజర్ చూస్తుంటే వీరిద్దరి మధ్య ఉండే రొమాంటిక్ ట్రాక్ చాలా వెరైటీగా ఉంటుందని అర్థమవుతోంది. ఒక పక్క హీరోతో ప్రేమలో ఉంటూనే, మరో పక్క అతనికే పెళ్లి సంబంధాలు చూడమని చెప్పే హీరోయిన్ క్యారెక్టర్ సినిమాలో మెయిన్ హైలైట్ అవ్వబోతోంది. యదునాథ్ మారుతీ రావు ఈ కథను నేటి తరం ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా చాలా ఫ్రెష్‌గా డీల్ చేశారని మేకర్స్ తెలిపారు. ఇక 'విష్ణు విన్యాసం' టీజర్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ని క్రియేట్ చేసింది. సుమంత్ నాయుడు గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 28న థియేటర్లలోకి రానుంది.

# 100 కోట్ల పారితోషికం క్లబ్‌లోకి శివకార్తికేయన్?



కోలీవుడ్‌లో అగ్ర హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, అజిత్, విజయ్, సూర్య ఇంత మంది ఉండగా, వీళ్లందరినీ వెంబడిస్తున్న ఒకే ఒక్క హీరో శివకార్తికేయన్ అనే విషయాన్ని గమనించాల్సిన టైమ్ వచ్చింది. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా బస్ కండక్టర్ శివాజీరావ్ గైక్వాడ్ నెమ్మదిగా నటనలో అడుగులు వేసి రజనీకాంత్ గా మారి సూపర్‌స్టార్‌గా రూపాంతరం చెందిన తీరు గురించి ఎక్కువగా ముచ్చటిస్తాం కానీ, ఇప్పుడు మరో తమిళ హీరో శివకార్తికేయన్ ఎదిగిన తీరు గురించి ఆరా తీస్తే నోరెళ్లబెట్టకుండా ఉండలేరు!అతడి జర్నీ గురించి షాకిచ్చే విషయాలే తెలుస్తున్నాయి. శివ కార్తికేయన్ మరో రామ్ చరణ్ లా ఎదుగుతున్నాడు అంటే అతిశయోక్తి కాదేమో! ఎలాంటి సినీనేపథ్యం లేకుండా ఒక మిమిక్రీ ఆర్టిస్టుగా మొదలై, అతడు నటనలో ప్రవేశించి ఈరోజు సూపర్ స్టార్ గా ఎదిగాడు. లక్షలు కాస్తా కోటికి ఎగబాకింది అతడి పారితోషికం.. ఇప్పుడు ఏకంగా 30 కోట్ల నుంచి 60 కోట్ల పారితోషికం అందుకునే స్థాయికి ఎగబాకాడు. చూస్తుండగానే 100 కోట్ల పారితోషికం అందుకునే హీరోగా రూపాంతరం చెందుతున్నట్టే కనిపిస్తోంది సీన్.మొత్తానికి శివన్న జర్నీ చాలా మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. అతడు కెరీర్ ఆరంభ దశలో -3- అనే సినిమాలో ధనుష్ పక్కన చిన్న పాత్రలో కనిపించినప్పుడు ఎవరూ పెద్దగా గుర్తించలేదు. తెలుగువాళ్లకు అతడు ఎవరో కూడా తెలీదు. ఆ తర్వాత 2016లో వచ్చిన -రెమో- అనువాద సినిమాతో తెలుగు యువతకు.. ముఖ్యంగా అమ్మాయిలకు బాగా కనెక్ట్ అయ్యారు. -వరుణ్ డాక్టర్- నుండి శివకార్తికేయన్ ప్రతి సినిమా తెలుగులో మంచి ఓపెనింగ్స్ రాబడుతోంది. -అమరన్- సినిమాతో ఆయనకు తెలుగులో 30 కోట్ల పైచిలుకు షేర్ రావడం ఒక సంచలనం. ఇటీవల వచ్చిన -పరాశక్తి-తో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ఇక పారితోషికంలో ఇప్పుడు 60 కోట్ల మార్క్ వద్ద ఉన్నాడు. నెమ్మదిగా అతడి రేంజ్ టెన్షన్ లేకుండా 100 కోట్ల పారితోషికం వైపు వెళ్తోంది. ఇది నిజంగా ఒక బ్యాక్ గ్రౌండ్ లేని హీరోకి నమ్మశక్యం కాని ఫిగర్.ఒకసారి గతంలోకి వెళితే.. హైదరాబాద్ తాజ్ కృష్ణలో అతడికి ఎదురైన చేదు అనుభవం గురించి మాట్లాడుకోవాలి. అతడు తన కెరీర్ తొలినాళ్లలోని సినిమాలను తెలుగులో రిలీజ్ చేయాలని తపించాడు. వాటి అనువాదాల ప్రమోషన్స్ కోసం హైదరాబాద్ తాజ్ కృష్ణ కి వచ్చినప్పుడు అతడిని తెలుగు మీడియా అంతగా పట్టించుకోలేదు. ర్యాండమ్ గా ఎవరో ఒక పొరుగు హీరో ప్రచారానికి వచ్చాడులే అనుకునేవారు. శివకార్తికేయన్ కి ఇంత సీన్ ఉంటుందని కనీసం మీడియా అయినా ఊహించలేదు. అప్పట్లో టాలీవుడ్‌లో ఆయనొక కొత్త ముఖం కావడమే నాటి ఘటనలకు కారణం. అప్పటికి లక్షల్లోనే పారితోషికం..ఐదారేళ్ల లో అతడి రేంజు 1 కోటికి చేరుకుంది..ఇప్పుడు 12 ఏళ్ల కెరీర్ లో ఏకంగా 60 కోట్లు అందుకుంటున్నాడు.. అమరన్, పరాశక్తి విజయాలతో సీన్ అంతా మారిపోయింది.. మునుముందు 100 కోట్ల క్లబ్ లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అమరన్ 300కోట్ల క్లబ్ సినిమా. తదుపరి చిత్రం సియోన్ 500 కోట్ల క్లబ్ లో చేరితే, అతడి డిమాండ్ 100 కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదు. పారితోషికం పెంచుకోవడం హీరోల ఇష్టం గనుక ఇదేమీ కష్టం కాదు.మరింత డీటెయిల్డ్ గా అతడి ఫ్లాష్ బ్యాక్ ని పరిశీలిస్తే, అతడు ఒక మిమిక్రీ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టి ఆ తర్వాత నటనా రంగానికి పరిచయమయ్యాడు. సినీ పరిశ్రమకు పూర్తిగా ఔట్‌సైడర్. అతడికి ఎలాంటి సినిమా బ్యాక్‌గ్రౌండ్ లేదు. నేడు సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోగా ఎదిగాడు. అతడి తండ్రి జైలు శాఖలో పని చేసేవారు. చదువుకునే రోజుల్లోనే ఆయన తండ్రి చనిపోయారు. మొదట టీవీ షోలలో శివకార్తికేయన్ మిమిక్రీ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత విజయ్ టీవీలో యాంకర్‌గా సూపర్ హిట్ అయ్యారు.చాలామంది నటవారసులు తండ్రుల అండదండలతో ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నా ఇక్కడ పనవ్వడం లేదు. కానీ బాలీవుడ్ లో కార్తిక్ ఆర్యన్, ఆయుష్మాన్ ఖురానా తరహాలో కోలీవుడ్ లో శివకార్తికేయన్ తన కష్టంతోనే ఆ స్థాయి మాస్ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. అందుకే అతడిని తమిళనాట -నెక్స్ట్ లెవెల్ స్టార్- అని పిలుస్తున్నారు. ఒకప్పుడు ప్రెస్ మీట్‌లలో ఎవరూ పట్టించుకోని స్థాయి నుండి.. ఈరోజు ఒక సినిమాకు 60 కోట్ల వరకు పారితోషికం తీసుకునే స్థాయికి చేరారు. 100 కోట్లు అతడి నెక్స్ట్ టార్గెట్ అన్నమాట!!హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో జరిగిన ఆ చేదు అనుభవం ఇప్పుడు ఆయనకు ఒక స్ఫూర్తి. అప్పట్లో తెలుగు మీడియాకు ఆయన ఎవరో తెలియదు.. కానీ ఇప్పుడు అదే మీడియా ఆయన ఇంటర్వ్యూ కోసం ఎదురుచూస్తోంది. ఒక రకంగా చెప్పాలంటే -సుడి- కంటే ఆయన -స్థిరత్వం- ఈ స్థాయికి చేర్చింది.

# "ఆపరేషన్ సింధూర్" పై సినిమా.. దర్శకుడు ఎవరంటే?



వాస్తవ సంఘటనలను వెండితెరపై ఆవిష్కరించడంలో వివేక్ అగ్నిహోత్రి స్టైలే వేరు. ది కశ్మీర్ ఫైల్స్, ది తాష్కెంట్ ఫైల్స్ వంటి చిత్రాలతో ప్రకంపనలు సృష్టించిన ఆయన, ఇప్పుడు భారత సైన్యం పరాక్రమాన్ని చాటిచెప్పే 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంతో సినిమా తీయబోతున్నారు. ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్‌తో కలిసి వివేక్ చేయబోతున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఉగ్రవాద స్థావరాలపై మన సైన్యం చేసిన మెరుపు దాడులను ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారు. వివరాలలోకి వెళితే..సాధారణంగా వివేక్ అగ్నిహోత్రి సినిమా అంటేనే ఏదో ఒక లోతైన నిజాన్ని బయటపెడతారనే నమ్మకం ప్రేక్షకుల్లో ఉంటుంది. ఈసారి ఆయన టార్గెట్ 'ఆపరేషన్ సిందూర్'. గతేడాది పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన వీరోచిత పోరాటమే ఈ సినిమా కథాంశం. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ దిగ్గజ నిర్మాణ సంస్థ 'టీ-సిరీస్' అధినేత భూషణ్ కుమార్‌తో వివేక్ చర్చలు జరిపారు. ఇప్పటికే వీరిద్దరి మధ్య సంప్రదింపులు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలను మన సైన్యం ఎలా ధ్వంసం చేసిందనే ఉత్కంఠభరిత సన్నివేశాలు ఈ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి.'ఆపరేషన్ సింధూర్ ' అనే టైటిల్ ఇప్పుడు ఫిలిం చాంబర్‌లో హాట్ కేకులా మారిపోయింది. ఈ పేరు కోసం ఏకంగా 15 నిర్మాణ సంస్థలు పోటీ పడటం విశేషం. ఇప్పటికే దర్శకుడు ఉత్తమ్ నితిన్ ఇదే పేరుతో ఒక సినిమాను అనౌన్స్ చేసి పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. అయితే భూషణ్ కుమార్ కూడా ఈ టైటిల్ రేసులో ఉండటంతో, వివేక్ అగ్నిహోత్రి సినిమాకు ఇదే పేరు పెడతారా లేక 'ది ఆపరేషన్ సిందూర్ ఫైల్స్' వంటి కొత్త పేరుతో వస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక నటీనటుల ఎంపికపై ఇంకా క్లారిటీ లేకపోయినా, వివేక్ సినిమాల్లో ఉండే నేచురాలిటీ కోసం బాలీవుడ్ స్టార్ హీరోలు కూడా ఈ ప్రాజెక్టులో భాగం కావాలని ఆశపడుతున్నారట.దేశభక్తిని, వాస్తవాలను ఇష్టపడే సినీ ప్రియులకు ఈ సినిమా ఒక గొప్ప అనుభూతిని ఇవ్వడం ఖాయం. వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వం వహిస్తున్నారు అంటే అది కేవలం సినిమా మాత్రమే కాదు, ఒక పరిశోధనాత్మక డాక్యుమెంటరీలా ఉంటుందని అందరికీ తెలిసిందే.ఇక భూషణ్ కుమార్ నిర్మాణ విలువలు తోడైతే ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో ప్రభంజనం సృష్టించడం ఖాయం. భారత సైన్యం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ఈ 'ఆపరేషన్' వెండితెరపై ఎప్పుడు మొదలవుతుందో అని ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM